

8వ పేజీలో...

## వరికి ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంట ఆయిల్ ఫామ్‌ను సాగు చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 01, జులై 2025 | 16 పేజీలు


# నిబంధనలు పాటించకపోతే... బస్సులు సీజ్




ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

వేసవి సెలవులు అనంతరం విద్యా సంవత్సరం జూన్ 12న ప్రారంభమైంది. ఒకవైపు అడ్మిషన్స్ ప్రక్రియ మరోవైపు తరగతుల నిర్వహణ మొదలైంది. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తరగతుల నిర్వహణ వేగవంతం చేసింది. వేసవి సెలవుల్లో విస్తృత ప్రచారం చేపట్టి విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించారు. తల్లిదండ్రుల కోరిక మేరకు విద్యార్థుల సౌకర్యం నిమిత్తం ప్రైవేటు యాజమాన్యాలు బస్సులను ఏర్పాటు చేశారు. గ్రామాల నుండి విద్యార్థులను పట్టణాలలో ఉన్న ప్రైవేటు పాఠశాలలకు రప్పించేందుకు బస్సులను ఏర్పాటు చేసి సమయానికి తీసుకువస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ విధానము ప్రైవేట్ యాజమాన్యాలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు కూడా గ్రామాలకు బస్సులను పంపి విద్యార్థులను కళాశాలకు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో బస్సుల ఫిట్ నెస్ పై రవాణా శాఖ నిఘా పెట్టింది.

**అధికారుల విస్తృత తనిఖీలు**

**ఫిట్నెస్ పరీక్షలు చేయించకపోతే చర్యలు**

**కేసులు నమోదు చేస్తున్న అధికారులు**

**ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల భారం**

**ఫీజుల నియంత్రణ చట్టం అమలుకు డిమాండ్**

ఫిట్ లెస్ బస్సుల విషయంలో రవాణా శాఖ అత్యంత జాగ్రత్త వహిస్తుంది. ఫిట్నెస్ పరీక్షలు యాజమాన్యాలు కొందరు బస్సులకు నిర్వహించగా మరికొందరు ఫిట్నెస్ పరీక్షలు చేయించకుండానే బస్సులను నడుపుతున్నారు. విద్యార్థులను ఆయా గ్రామాల నుండి పాఠశాలలకు, కళాశాలలకు తీసుకొస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో రవాణా శాఖ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి బస్సులను తనిఖీ చేస్తున్నారు. ఫిట్నెస్ ఉందా అనే విషయమై తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. ఫిట్నెస్ లేకపోతే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. దీంతో రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేస్తూ పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. జిల్లాలో 350 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో వేల సంఖ్యలో విద్యార్థులు చదువుకుంటున్నారు. నిత్యం ఆయా గ్రామాల నుండి పాఠశాలలకు బస్సుల్లో వచ్చి వెళ్తుంటారు. ఫిట్నెస్ లేకపోతే సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే రవాణా శాఖ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో 570 బస్సులు ఉండగా అందులో 475 బస్సులను ఫిట్నెస్ చేయించినట్లు అధికారులు పేర్కొన్నారు. 95 బస్సులకు ఫిట్నెస్ చేయించకుండా

2 లో..


16వ పేజీలో...

## ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్వహణ పరిస్థితులపై సమీక్ష

**సదుపాయాలపై జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు సమగ్ర ఆదేశాలు**

భువనగిరి, జూన్ 30 ప్రభాతవార్త ;

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) , ప్రభుత్వ వైద్య కళాశాల నిర్వహణ, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాల సమీక్ష నిమిత్తం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆధ్వర్యంలో సోమవారం ఒక కీలక సమీక్షా



## రీ కన్సులేషన్ పేరిట..

2 లో..

# అక్రమ వసూళ్ల దందా

**బిత్తరపోతున్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు**

**చోద్యం చేస్తున్న అధికార యంత్రాంగం**

**వసూళ్లల్లో వాటాల పంపిణీ**

**విచారణ జరిపిస్తే వెలుగులోకి మరిన్ని అక్రమాలు**

ప్రభాతవార్త – భువనగిరి

ధాన్యం కొనుగోళ్ల నిర్వాహణలో భాగంగా చేపట్టే రీ కన్సులేషన్ పేరుతో అడ్డగోళుగా కొంత మంది అందిన కాడికి జబదస్తీగా వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చెయ్యి తడపనిదే రీ కన్సులేషన్ ప్రక్రియ ముగియడం లేదని పలువురు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తమ గోడును వెల్లబోసుకుంటున్న సంఘటనలు లేకపోలేదు.

# నిబంధనలు పాటించకపోతే బస్సుల సీజ్

(మొదటి పేజీ తరువాయి)

రహదారులపై నడుపుతుండడంతో రవాణా శాఖ అధికారు లు తనిఖీలు చేసి సరైన ధ్రువపత్రాలు లేని కారణంగా కేసులు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 19 బస్సులను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఫిట్నెస్ లేకపోతే సహించేది లేదని అధికారులు అంటున్నారు. డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని, వాహనాలకు సంబంధించి అన్ని ధ్రువపత్రాలు ఉండాలని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స ఇట్లు అందుబాటులో ఉంచాలని బస్సుల రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. వేసవి సెలవుల్లోనే బస్సులకు ఫిట్నెస్ ఉండేలా చూసుకోవాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు అధికారులు సూచించారు. అయినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తునడంతో తనిఖీలలో లోపాలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు బస్సులను సీజ్ చేస్తున్నారు. కొందరు ఫిట్నెస్ రెన్యువల్ చేయించుకోకుండా రహదారులపై నడపడం నిబంధనలకు విరుద్ధం అంటున్నారు. బస్సుల విషయంలో అజాగ్రత్తగా ఉంటే విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారే ప్రమాదం ఉంటుంది. నల్లగొండ జిల్లాలో 1041 బస్సులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. యాదాద్రి భువన 573 ప్రైవేట్ పాఠశాలల బస్సులు ఉన్నట్లు గుర్తించి తనిఖీలు ముమ్మరం చేశారు. ఫిట్నెస్ లేని బస్సులను గుర్తించి సీజ్ చేయడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తున్నారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాల బస్సు పై సంస్థ పేరు చిరునామా, ఫోన్ నెంబర్ ఉండాలి. బస్సులకు తప్పనిసరిగా ఎల్లో కలర్ వేయించడంతోపాటు నాలుగు వైపులా పాఠశాలల పేరు రాయాలి. డ్రైవర్ వయసు 60 సంవత్సరాలకు మించి ఉండకూడదు. నాలుగు సంవత్సరాల సీనియార్టీతో పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. బస్సుల్లో సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించవద్దు. వాహనాల్లో కిటికీలు సీట్లు, సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. డ్రైవర్ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యుల ధ్రువీకరణ పత్రము అందజేయాలి. ప్రతి బస్సులో ఫిర్యాదుల పుస్తకము మెడికల్ కిట్ ఉండాలి. అటెండర్ ఉండాలి. యూనిఫాం ధరించాలి. పిల్లలు చేతులు తల బయటకు పెట్టకుండా కిటికీలకు జాలి ఏర్పాటు చేయాలి. అత్యవసర ద్వారము అగ్నిమాపక పరికరాలు ఉండాలి. ఫైర్ సమయంలో అలారం వచ్చేలా ఏర్పాటు చేయాలి. విద్యార్థులు సునాయాసంగా ఎక్కి దిగేందుకు మెట్లు ఉండాలి. రవాణా శాఖ పేర్కొన్న నిబంధనలను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాటించకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారు. ఇది ఇలా ఉండగా ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా ప్రతి సంవత్సరం కొనసాగుతుంది. ఒకవైపు ఫీజుల మోత మరోవైపు పుస్తకాల భారము తోడవడంతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతుంది. తాము ఇచ్చే పుస్తకాలను మాత్రమే కొనాలని యాజమాన్యాలు జారీ చేస్తుండడంతో తల్లిదండ్రులు ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. నోట పుస్తకాలు తక్కువ ధరకు కొనుగోలు చేసుకోవచ్చు. కానీ పాఠశాలల్లో అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేసుకోవాలంటే మోయలేని భారమవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల పాఠ్యపుస్తకాలకు ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థు ల పాఠ్యపుస్తకాలను పరిశీలిస్తే తేడా కనిపిస్తుంది. ఒకటి, రెండవ తరగతి చదివే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మూడు పార్టీ పుస్తకాలు మాత్రమే ఉంటాయి. ప్రైవేటు పాఠశాలల్లో ఆరు పాఠ్య పుస్తకాలు ఉంటాయి. ఈ క్రమంలో భారం పెరుగుతుంది. బ్యాగులు, టై, బూట్లు, యూనిఫామ్ అన్ని పాఠశాలల్లో కొనుగోలు చేసుకోమని యాజమాన్యాలు పేర్కొనడంతో తప్పని పరిస్థితుల్లో వేలాది రూపాయలు చెల్లించి తీసుకోక తప్పడం లేదు. పుస్తకాల ధరలను రెట్టింపు చేసి అమ్ముతున్నారు. పుస్తకాలు తీసుకున్నప్పుడు బిల్లులు కూడా ఇవ్వడం లేదు. నగదు తీసుకుంటున్నారు. గుట్టు చప్పుడు కాకుండా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వ్యాపారం చేస్తున్నారు. ఒకవైపు ఫీజులు మరొకవైపు పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్స్, బూట్లు తదితర మెటీరియల్ కొనుగోలు చేసుకునేసరికి తల్లిదండ్రులకు పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుంది. పుస్తకాలు, యూనిఫాం పాఠశాలల్లో అమ్మడం విద్యాశాఖ నిబంధనలకు వ్యతిరేకం. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు అంటున్నారు. ఈ విషయం లో తల్లిదండ్రులు ఎవరు ముందుకు వచ్చే పరిస్థితి లేదు. దీంతో ప్రైవేట్ యాజమాన్యాలు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. తనిఖీలు చేస్తే వాస్తవాలు బయటపడతాయి. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అందుకే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఫీజుల నియంత్రణ చట్టం పటిష్టంగా అమలు చేస్తే అధిక ఫీజులు వసూలు ను అరికట్టవచ్చు. తద్వారా విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది.

# రీ కన్సులేషన్ పేరిట అక్రమ వసూళ్ల దందా

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఒకవైపు మహిళా సంఘాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలన్న మహోన్నత లక్ష్యంతో అనేక పథకాలకు రూపకల్పన చేస్తూనే ధాన్యం కొనుగోలు నిర్వాహణలో కీలక బాధ్యతలను అప్పగించింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ ఎన్నో వ్యయ ప్రయాసాలను ఎదుర్కొని ఆరుగాళం చెమటోర్చి పండించిన ధాన్యంను తూకం వేసి మిల్లులకు ఎగుమతి చేయడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పడరాని పాట్లు పడ్డారు. ఇదిలా ఉంటే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎక్కడా ఎటువంటి చిన్న ఆరోపణలు రాకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించినా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మాత్రం వసూళ్ల బెడద మాత్రం తప్పడం లేదు. 2024-25 రబీ(యాసంగి) సీజన్‌లో యదాద్రి భువనగిరి జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే అందులో 124 ఐకెపి, 237 పిఏసిఎస్‌లు, 14 ఎఫ్‌పిఓ సారధ్యంలో నిర్వహించారు. ఈ సీజన్‌లో 42256 మంది రైతుల నుంచి 374706 మెట్రిక్ టన్నుల ధాన్యంను ఖరీదు చేసి రైతుల ఖాతాల్లో సుమారుగా రూ.8652933720లను రైతుల ఖాతాల్లో జమ చేయడంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల పాత్ర కీలకం. ఇంతటి వ్యయ ప్రయాసాలను ఎదుర్కొని కొనుగోలు కేంద్రాలను దిగ్విజయంగా ముగించినప్పటికీ రీ కన్సులేషన్ పేరిట జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని మార్కెటింగ్ విభాగంలో పనిచేసే కొంత మంది అధికారులు ముక్కు పిండి జబదస్తీగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నుంచి రూ.వేలను గుంజుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. దీంతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి కేంద్రాల సారథ్యంలో నిర్వహించిన కొనుగోలు కేంద్రాల నిర్వాహణను పూర్తి చేసిన అనంతరం ఇదే రీ కన్సులేషన్ పేరిట చెయ్యి తడపక తప్పడం లేదంటూ కొంత మంది సిఇఓలు బాహాటంగానే పేర్కొంటుడటం గమనార్హం. ఇదే విషయాన్ని కొంత మంది ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తాము ఎక్కడ నుంచి తెచ్చి ఎలా డబ్బులు ఇవ్వగలుగుతామని నిలదీస్తే రీ-కన్సులేషన్ పేరిట నిర్వాహణ బాధ్యతలు చూసే కొంత మంది ప్రభుత్వ సిబ్బంది ధాన్యం తూకాల్లో వ్యత్యాసాల్లో తేడాలు ఎదుర్కొక తప్పదని హెచ్చరికలు ఎదురౌతుండటంతో తీవ్ర గందరగోళ పరిస్థితులకు గురి కావాల్సిన వాతావరణం జిల్లాలో కన్పిస్తుంది. జిల్లా కలెక్టర్ ఒక వైపు సంక్షేమ పథకాల పేరిట ఏ ఒక్కరు డబ్బులు వసూళ్లు చేసినా సంబంధిత బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామంటూ హెచ్చరిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహణ బాధ్యతలు చూసిన క్షేత్ర స్థాయి నిర్వాహకులకు మాత్రం వసూళ్ల బెడద తప్పకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జిల్లా స్థాయిలోనే కొంత మంది రీ-కన్సులేషన్ పేరిట ముక్కుపిండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సిబ్బంది బాగోతంపై కూపీ లాగితే చేతులు మారుతున్న రూ.లక్షలు వసూళ్ల బండారం వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు.

## ఉద్యోగ విరమణ జీవితంలో చాలా కీలక ఘట్టం

*భూపాలపల్లి రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :*

ఖాజా మోహినుద్దీన్ 37 సంవత్సరాలు రెవెన్యూ శాఖలో నిర్విరామ సేవలు అందించారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టరేట్ లో పరిపాలన అధికారి విధులు నిర్వహిస్తున్న మహ్మద్ ఖాజా మోహినుద్దీన్ ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. విరమణ పొందుతున్న ఉద్యోగులు తమ జ్ఞాపకాలను, అనుభవాలను ప్రస్తుత ఉద్యోగులతో పంచుకోవాలని కలెక్టర్ సూచించారు. 37 సంవత్సరాలు సుదీర్ఘ కాలం ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని, జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకం ప్రారంభం అవుతుందని అన్నారు. ఉద్యోగి జీవితంలో చేసిన మంచి పనులు ప్రజల మనసులో శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు. ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఏఓ కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో, ప్రశాంతంగా గడవాలని కలెక్టర్ ఆకాంకించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఏఓ ఖాజా మొహీనుద్దీన్ 1988లో జూనియర్ అసిస్టెంట్ గా విధులలో చేరి, అంచెలంచెలుగా పదోన్నతులు పొంది పరిపాలన అదికారిగా ( తహసీల్దార్ క్యాడర్) లో పదవీ విరమణ చేసినట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో సామరస్యంగా వ్యవహరించాలని, అలా చేయడం వల్ల సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.

## 10 వ తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*మహబూబాబాద్ ప్రభాతవార్త*



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలుసుకొన్నాం చదువులమ్మ తల్లి నీడలో అంటూ.....33 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒక్క దగ్గర కలుసుకొన్నారు 1992... సంవత్సరం లో 10 వ తరగతి... అరవింద విద్యాలయంలో!! చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీ!!య సమ్మేళనం!! మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ పూర్వ విద్యార్థులు చిన్న నాటి స్కూల్ డ్రెస్ లతో 50 మంది పాల్గొని తమ చిన్ననాటి!!జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, ఉత్సాహంగా నృత్యాలు చేసి ఉల్లాసంగా గడిపారు. ఉద్యోగ, వ్యాపారరీత్యా ఎక్కడెక్కడో స్థిరపడి ఇతరదేశాల నుంచి ఐర్లాండ్, లండన్, అమెరికా బహ్రెయిన్ నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు 33 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పై కలుసుకొని ఒకరినొకరు గుర్తు చేసుకొని ఆలింగనం చేసుకొని తన్మయత్వంలో మునిగి తేలి భావోద్వేగబరితంగా గడిపీ తమ స్నేహాన్ని ఆత్మీయతను చాటుకున్నారు. పూర్వ విద్యార్థులు ఆటపాటలు అందరిని అలరించాయి. పాఠశాలలో విద్యాబోధన చేసిన ఆ నాటి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమ్మేళనంలో నాటి ఉపాధ్యాయులు...చంద్ర దేవ్, కుమార స్వామి, సలీం, కుమార్ నాగేశ్వర్ రావు శ్రీరామరావు ఫజల్ లక్ష్మి ృ నారాయ. మహ్మద్ వీరాస్వామి ఇతర దేశాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు తో పాటు ఇతర ప్రాంతాలలో సెటిల్ అయినా.. ఓం ప్రకాష్, ప్రమోద్, కటికరెడ్డి ఆదిత్య, మీనా. దర్మేందర్..రాజు శివరాం.. శ్రీను. నవీన్.. జంగా... ఉష శ్రీ.. కృష్ణ వేణి స్వామి నిరంజన్ సౌజన్య లు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



అనేక రకాల సమస్యల తో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 26 మంది పిర్యాదుదారులతో ఎస్పీ కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నడవడానికి ఇబ్బంది పడుతున్న ఫిజికల్లి ఛాలెంజ్ పర్సన్ దగ్గరకు స్వయంగా వెళ్ళి ఆయన సమస్య తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజాదివాస్ లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు, పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## ఆధార్ మార్పు కుఇబ్బందులు

*ఎల్కతుర్తి జూన్ 30 ప్రభాతవార్త:*

ఆధార్ కార్డు లోని మార్పుల కోసం ఇబ్బంది పడుతున్న బాధితుల వైనం ఇది. మండల పరిధిలోని దామర గ్రామానికి చెందిన అలకుంట రమేష్ సతీమణి కి ఆధార్ కార్డులో పుట్టింటి చెందిన ఇంటి పేరుతో మక్కల లత గా ఉండడం చేత భర్త ఇంటి పేరుతో అలకుంట లత గా ఆధార్ కార్డులో మార్పు కోసం మండల జిల్లా పరిధి కార్యాలయాల తో పాటు ఆధార్ సెంటర్ల తిరిగిన మార్పు చేయకపోవడంతో కొత్త రేషన్ కార్డు మంజూరు కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు రాక ఇబ్బందులు ఎదుర్కొనగా, తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల మంజూరులోకొత్త రేషన్ కార్డులను మంజూరు చేసి ఆశలు రేకెత్తించగా కానీ దేవుడు వరమిచ్చిన పూజారి ప్రసాదం ఇవ్వకపోవడం గా సామెతగా మారిందని బాధితులుఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ కార్డులో ఇంటిపేరు మార్పు చేయకపోవడంతోజిల్లా అధికారులు మండల అధికారులు స్పందించి ఆధార్ కార్డులో ఇంటిపేర్లు మార్చి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని అధికారులను వేడుకున్నారు.

# మహిళ పై ఆర్ఎంపీ డాక్టర్ అత్యాచారం, హత్య

హాలియా, (గుర్రంపోడు) ,ప్రభాతవార్త జూన్ 30: ఓ ఆర్ ఎం పి వైద్యుడు మహిళపై అత్యాచారం చేసి ఆపై ఆమె ను హత్య చేశాడు. ఘటన నల్గొండ జిల్లా గుర్రంపూడ్ మండలం జూనూతల గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గుర్రంపోడ్ ఎస్ఐ పసుపులేటి మధు తెలిపిన ప్రకారం గుర్రంపోడు మండలం జూనూతుల గ్రామానికి చెందిన మంకెన జ్యోతి 37 శ్రీనివాస్ రెడ్డి దంపతులు గత కొంతకాలంగా మిర్యాల గూడలో నివాసం ఉంటున్నారు. కాగా జ్యోతి ఆదివారం మిర్యాలగూడ నుంచి తన స్వగ్రామానికి బయలుదేరింది. మార్గమధ్యంలోని మల్లేపల్లి కి వచ్చి బస్సు దిగగానే తన భర్తకు ఫోన్ చేసి తనకు జూనూతల వెళ్లడానికి ఆలస్యమైనందున తమ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మహేష్ అనే వ్యక్తికి ఫోన్ చేసి రమ్మని చెప్పింది. ఆ తర్వాత భర్త శ్రీనివాస్ రెడ్డి తన భార్య కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ వచ్చింది. ఆ తర్వాత ఆర్ఎం డాక్టర్ మహేష్ జ్యోతికి బలానికి ఇంజక్షన్ వేస్తాను అని చెప్పి గడ్డి మందును ఇంజక్షన్ ద్వారా జ్యోతి రెండు చేతులకు బలవంతంగా ఇచ్చాడు. అనంతరం వాటర్ లో గడ్డి మందులు కలిపి బలవంతంగా ఆమెకు తాపించి ఆ తర్వాత అత్యాచారం చేశాడు. ఆమెను ఆర్ఎంపీ డాక్టర్ కారులో అర్ధరాత్రి సమయంలో తీసుకు వెళ్తుండగా మండల సరిధిలోని కాచారం స్టేజీ వద్ద పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా కారులో జ్యోతి అపస్మారగ స్థితిలో పడి ఉంది. ఆమెను వెంటనే పోలీసులు చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. అక్కడ డాక్టర్ పరీక్షి ంచి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందింది. భర్త శ్రీనివాస్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధు తెలిపారు.

## మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి

:సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**హాలియా, ప్రభాత వార్త, జూన్ 30:** దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం హాలియాలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో నిర్వహించిన సిపిఎం నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ లన్నింటినీ కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా దారదత్తం చేస్తుంద న్నారు. రైతులకు మన చట్టాలు తీసుకొచ్చి దొడ్డిదారిన అమలు చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. కార్మికులకు నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకొచ్చి కార్మికుల జీవితాలను నడిరోడ్డుకు తీసుకొచ్చిందని, కార్మికులు ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా 12 గంటల పని విధానం అమలు చేయడానికి పూనుకుంటుందని దీనిని కార్మికులంతా వ్యతిరేకించాలన్నారు. మోడీ ప్రభుత్వాన్ని చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల




అమలను కచ్చితంగా అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో, నిర్మాణంలో రాజకీయ జోక్యం నివారించి, లబ్ధిదారులకు చెల్లింపులో అవినీతి, అక్రమంలో చోటు లేకుండా చూడాలని ఆయన కోరారు. అనంతరం నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులలో మతం మతతత్వం అనే క్లాసును సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, పార్టీ నిర్మాణం, పని పద్ధతులు, శాఖల నిర్మాణం అనే క్లాస్ ను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ పార్టీ సభ్యులకు బోధించారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ గా కొండేటి శ్రీను, మండల కార్యదర్శిలు అవుతా సైదయ్య, దైద శ్రీను, కందుకూరి కోటేష్, దుబ్బా రాంచంద్రయ్య, జటావత్ రవి నాయక్, కత్తి లింగారెడ్డి, ఎస్ కే బషీర్, నల్లబోతు సోమయ్య, కొప్పు వెంకన్న,వేములకొండ పుల్లయ్య, మల్లికంటిచంద్రశేఖర్, కారంపూడి ధనమ్మ, కోరే రమేష్,రెబెల్లి వెంకటేశ్వర్లు, యశోద, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి



జాయింట్ కలెక్టర్ కి సిపిఎం మండల కమిటీ వినతి పత్రం అందజేత

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జులై 01:** మండల కేంద్రం లో కబ్జాలో వున్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం వెంటనే స్వాదీనం చేసుకో వాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ గ్రీవెన్స్ డేలో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లా డుతూ కబ్జాలో వున్న ప్రభుత్వ భూమిని స్వాదీనం చేసుకొని ఆ భూమిని తాసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, బీసీ బాయ్స్ హాస్టల్, బీసీ గురుకుల హాస్టల్ కి కేటాయించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు , బీసీ హాస్టల్ లకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం,అధికారులు మాత్రం కాలయాపన చేస్తున్నారని అన్నారు. కొత్త మండలం ఏర్పడి సుమారు 8 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు సొంత కార్యాలయాలు లేకపోవడం ఇబ్బందిగా ఉందని అన్నారు. ప్రభుత్వం,పాలకవర్గాలు మారుతున్న అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉందన్నారు. ప్రభుత్వ భూములను తక్షణమే స్వాధీనం చేసుకొని కార్యాలయాలకు నాంది పలకవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జగదీష్, పుల్లన్న, చాంద్,బాషా, గోపి,తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 14 అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 30** నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు ఈనెల 29వ తేదీన నల్లగొండ మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14 విభాగంలో పి వెంకట సాయి ఎస్కే నజీబ్ ఆర్ నిఖిలేష్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకు



ఎంపికయ్యారని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ పిఈటి జై కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థులు జేఎన్ వి స్టేడియం హనుమకొండలో జూలై నెల 6, 7 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థులను సెయింట్ జోసెఫ్ హై స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లలిత సిస్టర్ క్లారా, పి ఇ టి జై కిరణ్ కుమార్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## నకిలీ విత్తనాలు. ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు వ్యవసాయ అధికారి సన్నీ రాజ్

**తిప్పర్తి జూన్ 30 ప్రభాతవార్త** నకిలీ విత్తనాలు రైతులకు విక్రయించాలని చూస్తే కఠిన చర్యలు ఉంటాయని తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి బి సన్నీ రాజు అన్నారు. మండలంలోని పజ్జూర్ గ్రామంలో ఆగ్రో రైతు సేవ కేంద్రం తనిఖీ చేయడం అనంతరం వివిధ గ్రామాలలో ఉన్న ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు రైతులకు విక్రయించాలని చూస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు తనిఖీలో భాగంగా ప్రతి షాపులో రికార్డులను పరిశీలించారు స్టాక్ వచ్చినప్పుడు నమోదు చేయాలని ప్రతిరోజు సేల్స్ వివరాలు నమోదు చేయాలని ప్రతి షాప్ ముందు ధరల పట్టి స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని రైతులకు ఇచ్చే బిల్లులో విత్తన తయారీ డేటా సీడ్ బ్రాంచ్ కోడ్ స్పష్టంగా రాయాలని రైతుల పథకాలు తేదీ స్పష్టంగా రాయాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లుగా తెలిస్తే వ్యవసాయ శాఖ లేదా పోలీసు అధికారులకు తెలుపాలన్నారు. నకిలీ విత్తనాలతో పట్టుబడ్డ వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామన్నారు. అలాగే సీడును నిలువ చేసి రేట్ పెంచాలని చూస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఈఓ తదితరులు ఉన్నారు

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో కరాటే మాస్టర్ రమేష్ మృతి

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 30 నాగార్జునసాగర్ శివం హోటల్ వద్ద ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో హాలియా కు చెందిన కరాటే మాస్టర్ రమేష్ మృతి చెందారు ఆయన అసిస్టెంట్ కు తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారని, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని నాగార్జునసాగర్ టౌన్ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 30



బస్సు డ్రైవర్ అజాగ్రత్తతో జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తెల్లవారు జామున 03:50 నిమిషాల సమయం లో ఎన్ఎల్01 బి4559 నెంబర్ గల ఎస్వీఆర్ ప్రైవేట్ ట్రావెల్స్ డ్రైవర్ తన యొక్క బస్సును హైదరాబాద్ వైపు రాంగ్ రూట్లో వెళ్తూ రెడ్డయ్య ఫ్యాక్టరీ వద్ద ఎదురుగా వస్తున్న టిజి07ఎస్ 5826 నెంబర్ గల మారుతి ఈకో వ్యాన్‌ను ఢీకొట్టగా అందులో ప్రయాణిస్తున్న కల్మకొలను అశోక్ రెడ్డి తండ్రి ధర్మారెడ్డి వయసు 65 సంవత్సరాలు, కులం రెడ్డి ,వృత్తి ఆర్టీసీ రిటైర్డ్ డ్రైవర్, గ్రామం పల్లెపాడు అను అతనికి మరియు అతనితోపాటు ఉన్న వ్యాన్ డ్రైవరు,మరొక వ్యక్తికి గాయాలు కాగా, అందరిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో నార్కట్పల్లిలోని కామినేని హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కాల్మెకొలను అశోక్ రెడ్డి మృతిచెందాడు.అతని బంధువులు కల్మకొలను రామ్ రెడ్డి ఫిర్యాదు మేరకు నార్కెట్పల్లి ఎస్ఐ డి.క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 30



గుర్తు తెలియని వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన పట్టణ శివారులో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్కెట్‌పల్లి వచ్చే రోడ్డులో బైపాస్ (ఫ్లైఓవర్) దగ్గర కోళ్ల ఫారం వద్ద రోడ్డుకు ప్రక్కనఒక గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు.మృతదేహాన్ని ప్రాథమికంగా పరిశీలించిన పిమ్మట ఇచ్చిన సమాచారం మేరకు వయస్సు: సుమారు 40 నుండి 45 ఏళ్ల మధ్య ఉండవచ్చునని, చేతికి: కంకణం, జంజము, మెడలో: తాయత్తు,ఎడమ చేతికి: గోరింటాకు ఉందని తెలిపారు.ఈ వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం ఉంటే వెంటనే కింది నంబర్లకు సమాచారం ఇవ్వగలరని స్థానిక ఎస్ఐ డి.క్రాంతి కుమార్ తెలిపారు.చరవాణి నంబర్లు: 6309680086 8712670186 8712670148.ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులకి చేరే విధంగా సోషల్ మీడియాలో కూడా ప్రచారం చేయాలని ఆయన కోరారు.

## ఎస్ఐ ప్రశాంత్ ను సన్మానించిన కార్పెంటర్ యూనియన్ సంఘం నాయకులు

హాలియా, ప్రభాత వార్త, జూన్ 30:



హాలియా పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఐ బండి సాయి ప్రశాంత్ ని మర్యాద పూర్వకంగా కలిసి హాలియా పోలీస్ స్టేషన్ లో కార్పెంటర్ యూనియన్ సంఘం పట్టణ అధ్యక్షులు కాతోజు యల్లయ్య చారి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సైని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోనగంటి సాగరచారి, మేలోజు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి నాగార్జున పరిపూర్ణ చారి, ఉపాధ్యక్షులు తవుడోజు యాదగిరి చారి, బొడ్డుపల్లి సైదాచారి, కోశాధికారి నాగార్జున బ్రహ్మాచారి, ముఖ్య సలహాదారులు మెరుపోజు శ్రీనివాస్ చారి, బొడ్డుపల్లి ద్రోణాచారి, గౌరవ సలహాదారులు పోలోజు అంజయ్య చారి, ఒరుపాల లక్ష్మణాచారి, సభ్యులు బొడ్డుపల్లి వెంకటాచారి, చౌడోజు రాజయ్యచారి, కాతోజు పరిపూర్ణ చారి, సోనగంటి రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు సిపిఎం మద్దతు



నడిగూడెం, జూన్ 30, (ప్రభాతవార్త): మోదీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడులను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగు సార్వత్రిక సమ్మెకు సీపీఎం మద్దతు ఇస్తుందని ఇస్తుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు అన్నారు.మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సోమవారము ఎస్కే మస్తాన్ అధ్యక్షత వహించిన మండల కమిటీ సమావేశంలో నెమ్మది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత దేశం లో రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేసి పెట్టుబడి దారుల, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పాలన చేస్తుందన్నారు. దేశాన్ని కులం, మతం పేరుతో ప్రజలను చీలుస్తూ పాలన చేస్తుందన్నారు.దేశం లో నిరుద్యోగం, పేదరికం,పెరిగిందని, సంపన్నుల ఆదాయాలు పెరిగి సామాన్యుల జీవిన ప్రమాణాలు పూర్తిగా పడిపోయాయని , రోజుకు 178 రూపాయల ఆదాయంతో బ్రతకాలనీ కేంద్ర ప్రభుత్వ మంత్రి స్వయంగా చెప్పటం, వారానికి 70 గంటల పని చేయాలని చెప్పటం చూస్తే తిరిగి రోజుకు 12 గంటల పని విధానం తెచ్చే ప్రమాదం ఉందని నెమ్మది అన్నారు.రాష్ట్రం లో వర్ష కాలం ప్రారంభం అయినప్పటికీ నేటి వరకు రైతులకు అందుబాటులో ఎరువులు , విత్తనాలు అందుబాటులో లేవని నెమ్మాది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని, భూ భారతిలో రైతులు పెట్టిన దరఖాస్తులను వెంటనే పరిష్కారం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందించాలని నెమ్మాది డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, ఏనుగుల వీరాంజనేయులు, ఎస్కే లతి బాబు, మల్లెల వెంకన్న, రేఖ తిరపయ్య, బెల్లంకొండ హనుమయ్య, సంపత్ పిచ్చయ్య, బొద్దు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై ప్రజలకు అవగాహన సదస్సు



అనంతగిరి జూన్ 30 (ప్రభాత వార్త): రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై నవీన్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలో రెవిన్యూ అధికారులు డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్,ఆర్ ఐ వెంకట నాగేష్ తో కలిసి పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్ష, అంటరానితనం,హక్కులకు భంగం కలిగించడం తదితర అంశాల పై అవగాహన కల్పించి చట్టాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు.గ్రామంలో కుల మతాలకు అతీతంగా అందరూ కలి ఉండాలని,ఎవరు కూడా కులం,మతం పేరిట దూషించడం చేయవద్దనిసూచించారు.ప్రజలు పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు.కుల వివక్ష లేకుండా గ్రామంలో అందరూ సోదర భావంతో కలసి మెలసి ఉండాలన్నారు.గ్రామంలో అంటరానితనం వంటి అమానుషమైన చర్యలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.గ్రామంలోని ప్రజలు అందరూ వారి పిల్లలకు సరైన విద్యను అందించాలని,విద్య ద్వారానే సమాజంలో గౌరవ మర్యాదలు దొరుకుతాయని,చదువు లేకుంటే మన హక్కుల గురించి మనకు కూడా తెలియదని అన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ



అనంతగిరి జూన్ 30 (ప్రభాత వార్త): ఆశాజ్యోతి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు,నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు హాజరై విద్యార్థులకు బ్యాగులు నోట్ బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు, గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం ఫౌండేషన్ డైరెక్టర్ నంద గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.ఎన్నారైలు వెలిగేటి కరుణాకర్, వంశీ గారి సహకారంతో సంస్థ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి కృషి చేయడానికి తమ వంతుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ సలీమ,ఉపాధ్యాయులు సుకన్య, గోపతి కనకారావు,బాలరాజు ధరావత్ లక్ష్మ ్మ, నర్రా గోవిందరెడ్డి,నాగమణి,సైదులు షేక్ వసీం,జానకి రాములు,పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతోనే ఉద్యోగికి గుర్తింపు



మునగాల జూన్ 30 (ప్రభాతవార్త): విధుల పట్ల అంకితభావంతో పనిచేసినప్పుడు గుర్తింపు లభిస్తుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. మునగాల మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న రావుల వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని సోమవారం హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 39 సంవత్సరాలు పాటు అటెండర్ గా విధి నిర్వహణలో భాగంగా సేవలందించి ఉన్నత అధికారులకు పలు రాజకీయ పార్టీ నాయకుల తో స్నేహశీలిగా వ్యవహరించారన్నారు.కార్యాలయంలో ఏ ఉద్యోగైన విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసినప్పుడే వారికి అధికారులు, ప్రజల నుంచి మన్ననలు అందుతాయి అన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న రావుల వెంకటేశ్వర్లు ఇకపై ప్రజాసేవకు అంకితం కావాలని కోరారు. అనంతరం పదవి విరమణ పొందిన రావుల. వెంకటేశ్వర్లు దంపతులను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఎంపీడీవో రమేష్ దీన్ దయ్యాల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి. బుచ్చి పాపయ్య,కోదాడ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ కాసర్ల. కోటేశ్వరావు ,కొప్పుల జైపాల్ రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, సుంకర అజయ్ కుమార్, తొగరు. రమేష్,ఉప్పుల యుగంధర్ రెడ్డి, ఉప్పుల. రజిత జానకి రెడ్డి, కాసర్ల. శ్రీను, గంధం. సైదులు, తాసిల్దార్ రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగు మెలకువలు

మునగాల జూన్ 30 (ప్రభాతవార్త): వానాకాలం చిరుధాన్యాల సాగు మెలకువ ల పై వీడియో కాన్ఫరెన్స్ జరుగుతున్నట్లు ఏఓ బి. రాజు తెలిపారు. వ్యవసాయ శాఖ లో ప్రతి మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో, రైతులకు జరిగే శిక్షణా కార్యక్రమంలో భాగంగా జరిగే రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్) లో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోనిమునగాల రైతు వేదిక, ఆకుపాముల రైతు వేదిక, రేపాల రైతు వేదిక లలో వీక్షి ంచే కార్యక్రమానికి రైతులు సకాలంలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతో వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకోవచ్చు అన్నారు.

## పౌర హక్కులను ప్రతి ఒక్కరు గౌరవించుకోవాలి

మునగాల జూన్ 30 (ప్రభాతవార్త): పౌర హక్కులను ప్రతి ఒక్కరు గౌరవించుకోవాలని తాసిల్దార్ రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ముకుందాపురంలో ఎస్ సి కాలనీ లో పౌరహక్కుల దినోత్స వం నిర్వహించారు. రాజ్యాంగం ప్రకారం పౌర హక్కులకు ఏ ఒక్కరు భంగం కలిగించకుండా సమాజంలో ప్రతి ఒక్కరు గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు . కులాలను వర్గాలు చేసి హేళనగా మాట్లాడవద్దు ప్రతి ఒక్కరితో మర్యాదగా మెలగాలన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాలు ఎస్సీ కార్పొరేషన్ మండల ప్రత్యేక అధికారి నాగేందర్ ఆర్ ఐ రామారావు ఏపీవో శైలజ తదితరులు పాల్గొన్నారు.




## ఆవిర్భావ దినోత్సవం వేడుకలు విజయవంతం చేయాలి



నడిగూడెం, జూన్ 30, (ప్రభాతవార్త): పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సోమవారం నడిగూడెం మండలం తెల్లబెల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణ పనులను ప్రారంభించారు. జులై 7న నిర్వహించే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులు కోరారు. గ్రామాల్లో జెండా గద్దెలను నిర్మించి జెండాలను ఆవిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎలమర్తి రాము మాదిగ నడిగూడెం మండల్ ఇంచార్జ్, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కో ఇన్చార్జ్ పందిటి నవీన్ కుమార్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోషే మాదిగ, తెల్లబెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చేకూరి కృష్ణ , మాజీ మండల అధ్యక్షుడు దున్నరాజు మాదిగ, చేకూరి నాగరాజు మాదిగ నెమ్మది సుధాకర్ చేకూరి ఆనందరావు నెమ్మది కాంతారావు, పులి రాజు, పాల్గొన్నారు.

## నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి



నడిగూడెం, జూన్ 30, (ప్రభాతవార్త): త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా॥ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో తెల్లబెల్లి గ్రామంలో ప్రత్యేక డ్రైడే సోమవారం నిర్వహించడం జరిగింది.గత సంవత్సరం తెల్లబెల్లి గ్రామంలో వచ్చిన డెంగ్యూ కేసుల దృష్ట్యా,ఈ సంవత్సరం కూడా డెంగ్యూ కేసులు పునరా వృతం కాకుండా ముందస్తు జాగ్రత్తతో త్రిపురవరం వైద్య సిబ్బంది,ఆశాలు ఇంటింటికి తిరిగి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాల్లో పెంటకుప్పల్లోనూ, పూల కుండీలలో, వాడి పడేసిన టైర్లలో, కొబ్బరి చిప్పలలో, ప్లాస్టిక్ డబ్బాలలో, పగిలిన కుండలలో, ఎండాకాలం వాడి వదిలిన కూలర్లలో, నీరు నిల్వ ఉంటే దోమలు పుట్టి, కుట్టడం ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడువాపు వ్యాధులు వొచ్చే అవకాశం ఉందని కావున ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు.గ్రామ కార్యదర్శి ప్రవల్లిక గ్రామపంచాయతీ సిబ్బందితో నీరు నిలువ ఉన్న పెద్ద పెద్ద గుంటలలో ఆయిల్ బాల్స్ వేయించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కృష్ణ మూర్తి, ఎ. యన్. ఎం లు సుజాత, మంగ, రాధ, జ్యోతి, ఆశాలు శైలజ, మండల ఆశాలు, గ్రామ కార్యదర్శి ప్రవలిక, పంచాయతీ సిబ్బంది నాగరాజు, రాములు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## నివాళులర్పించిన బిజెపి నాయకులు

నడిగూడెం, జూన్ 30, (ప్రభాతవార్త): నడిగూడెంకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు ముప్పాని కొండయ్య ఇటీవల మృతి చెందగా సోమవారము ఆ పార్టీ నాయకులు కొండయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పటిష్టతకు ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరము పాటుపడ్డారని అన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో బందారు వీరబాబు యాదవ్, పావయ్య, గురవయ్య, బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, సతీష్, సంతోష్, గోపాల్ రెడ్డి, నాగరాజు, గోపి,

# పాల సంఘం ఎన్నికలను బహిష్కరించిన రైతులు

*రామన్నపేట, జూన్ 30 ప్రభాతవార్త*

మండలంలోని సిరిపురం ప్రాథమిక పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికలను రైతులు బహిష్కరించారు. సోమవారం సిరిపురం గ్రామంలోని ప్రాథమిక పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం భవనంలో ఎన్నికల అధికారిగా కందిమల్ల జోగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ఏర్పాట్లు చేశారు. మొత్తం 63 ఓట్లు ఉండగా దీనిలో గత పాలకవర్గం అనర్హులైన పాలు పోయని రైతుల పేర్లు కూడా నమోదు చేసి ఓటు హక్కు కల్పించారని , రోజు పాలు పోసే అర్హులైన రైతుల పేర్లు నమోదు చేయకుండా వారికి ఓటు హక్కు కల్పించలేదని ఆరోపిస్తూ ముక్తకంఠంతో రైతులు ఎవరు ఓటింగ్లో పాల్గొనలేదు. అర్హులకు ఓటు హక్కును కల్పించకుండా గత పాలకవర్గం తమ ఇష్టానుసారంగా అనర్హుల పేర్లను నమోదు చేసి వారికి ఓటు హక్కును కల్పించిందని, పలువురు రైతులు ఆరోపించారు. వెంటనే అర్హులైన రైతుల పేర్లను నమోదు చేసి ఓటు హక్కు కల్పించాలని దాని తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని రైతులు డిమాండ్ చేశారు. తమ ఇష్టానుసారంగా అనర్హుల ఓట్లను నమోదు చేసి అధికారులను మభ్యపెట్టి ఎన్నికలను నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తున్నారని రైతులు ఆరోపించారు. అర్హులైన రైతులకు ఓటు హక్కు



కల్పించాలని ముక్తకంఠంతో రైతులు ఎవరు ఓటు హక్కును వినియోగించుకోకుండా సంఘం ముందు తమకు న్యాయం చేయాలని రైతులు నిరసన వ్యక్తం చేశారు. పాల సంఘం లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని నినందించారు. ఓటు హక్కును ఎవరు వినియోగించుకోకపోవడంతో పాలకవర్గ కమిటీని రద్దు చేయడం జరుగుతుందని ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎన్నికల అధికారి కందిమల్ల జోగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలోశాంతియుత నిరసన దీక్ష

*రామన్నపేట, జూన్ 30 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మండల ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శాంతియుత నిరసన దీక్ష కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైరాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలాన్ని ,25 వేల రూపాయలు పెన్షన్ అనేఅంశాన్ని మేనిఫెస్టోలో పొందు పరిచారని, తక్షణమే తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి గుర్తింపు కార్డులు, పించన్లు, ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ఎస్.కె చాంద్ మాట్లాడుతూ రామన్నపేట మండలం అంటే తెలంగాణ ఉద్యమకారులకు పుట్టినిల్లు లాంటిదని, నాడు తెలంగాణ ఉద్యమం కొరకు పోరాటం చేసిన వారు నేడు కొంతమంది అమరులు అయినారని, వారికి కూడా ప్రభుత్వం వారి యొక్క డిమాండ్లను నెరవేర్చాలనిమండల వ్యాప్తంగా ఉన్న



ఉద్యమకారులను గుర్తించివారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు.ఉద్యమం అనంతరం నష్టపోయిన ఉద్యమకారులకు,చనిపోయిన ఉద్యమకారులైనారపాక మల్లయ్య ,సాల్వేర్ వెంకటేశం మహ్మద్ అలీ ,రషీద్,కళింగ రాజు ,మోటే అంజన్న, గడ్డం స్వామి , ఏలూరు కుమారస్వామి , తదితర కుటుంబాలను గుర్తించి వారికి సరైన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, సీనియర్ తెలంగాణ ఉద్యమ నాయకులు గంగాపురం యాదయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు నియోజకవర్గ సాధన సమితి నాయకులు రెబ్బాసు రాములు, మండల అధ్యక్షులు నోముల శంకర్, బోగారం మాజీ ఉపసర్పంచ్ ఉద్యమ నాయకులు ఎండి ఇమామ్ సాబ్, ఉద్యమ నాయకులు ఎండి యాకూబ్,ఆముద శ్రీను, మేడి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు

# అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



*భువనగిరి రూరల్ జూన్ 30 ప్రభాతవార్త*

:భువనగిరి పట్టణంలోని ఇందిరమ్మ కమిటీల పేరుతో లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో చేసి కాంగ్రెస్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకుల కుటుంబ సభ్యులకు, పార్టీ కార్యకర్తలకు, డబ్బులు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విషయం తెలిసినప్పటికీ స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోనందున ఆయన కనుసన్నల్లోనే అవినీతి జరుగుతుందా అని ప్రశ్నించారు. ఇల్లు లేని నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగాలని అర్హులకె ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఇందిరమ్మ కమిటీ లను రద్దుచేసి ప్రభుత్వ అధికారుల చేత లబ్ధిదారుల నిర్ణయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, నాయకులు నువ్వుల సత్యనారాయణ, అతికం లక్ష్మీ నారాయణ గౌడ్, ఇట్టబోయిన గోపాల్, అందె శంకర్, కుశంగల రాజు, కడారి వినోద్, ఖాజా అజీముద్దీన్, దిడ్డికాడి భగత్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన అవసరం

*ఆత్మకూరు(ఎం), జూన్ 30 ప్రభాతవార్త:*

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తాసిల్దార్ వి లావణ్య అన్నారు. మండల పరిధిలోని కప్రాయపల్లి గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలుంటాయన్నారు. భంగం కలిగించినవారు ఎవరైనా సరే శిక్షార్హులవుతారన్నారు. కులవివక్ష, అంటరానితనం, వృద్ధులు, మైనార్టీ, దళిత, వెనుకబడిన, సమాన ఉపాధి హామీ తదితర హక్కుల గురించి వివరించారు. కులమతాలకు అతీతంగా అందరు కలిసి ఉండాలని సూచించారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారికి రాజ్యాంగం హక్కులు కల్పించిందన్నారు. వీటిని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నూనె వెంకటేశ్వర్లు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభించి అర్హులకు ఇవ్వాలి

*బీబీనగర్, జూన్ 30 ప్రభాతవార్త:*



రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే ప్రారంభించి అర్హులైన వారందరికీ ఇవ్వాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల నిరుద్యోగి యువతకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండడానికి రాజీవ్ యువ వికాస్ పథకం తీసుకొస్తున్నామని ప్రకటించారని అన్నారు. జూన్ 02 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున నిరుద్యోగులకు పథకం ద్వారా నిధులు కేటాయిస్తామని ప్రకటించింది కానీ ఇంతవరకు మళ్లీ ఈ పథకం గురించి ఎటువంటి ముందడుగు లేదు విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజువ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని నేటికీ కూడా అమలు కాలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని వికసింపజే యాలని అన్నారు. రాష్ట్రంలో 16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి కోసం బ్యాంకు రుణాలు ఇవ్వక అనేకమంది అప్పులపాలై ప్రాణాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. యువత తమ కాళ్ళ మీద నిలబడే విధంగా అడుగులు వేయాలని,నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ద్వారా వారికి ఆర్థిక సహాయం రాయితీ ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

*రామన్నపేట, జూన్ 30 ప్రభాతవార్త*



మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు అండగా నిలిచారు.గ్రామానికి చెందిన నోముల రవి వర్మ (యాదయ్య ) ఇటీవల మృతి చెందారు.వారి కుటుంబానికి చేయూత గా 14,700 రూపాయలు వారి భార్య కు సోమవారం బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం అధ్యక్షులు నోముల స్వామి ప్రధాన కార్యదర్శి ముత్యాల శివకుమార్, ఉపాధ్యక్షులు చిప్పలపల్లి స్వామి, నోముల శ్రీరాములు, ముత్యాల సాయిలు, చిప్పలపల్లి లక్ష్మయ్య, నోముల లింగయ్య,నోముల రామలింగయ్య, నోముల సుదర్శన్,నోముల లక్ష్మణ్, చిప్పలపల్లి రవీందర్, నోముల మురళి, చిప్పలపల్లి రాములు,నోముల నరేష్, నోముల యాదగిరి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా భూక్య సంతోష్ నాయక్

*భువనగిరి రూరల్ జూన్ 30 ప్రభాతవార్త*



:యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా పనిచేసిన భూక్య సంతోష్ నాయక్ ను రాష్ట్ర కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ సోమవారం జాతీయ కమిటీ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా నియమాకానికి సహకరించిన రాష్ట్ర, జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజా శ్రేయస్సు కొరకు, గిరిజనుల హక్కుల సాధనకై ప్రతి నిత్యం పాటుపడుతనని, ప్రజలను చైతన్య చేసి, ప్రతి తండాలో 100!! అక్షరాస్యతను సాధించడమే తమ లక్ష్యం అని అన్నారు.

# ప్రసాదముల తయారీ చింతపండు చోరీలో నలుగురు సస్పెండ్

## ఈవో వెంకట్రావు.

*యాదగిరిగుట్ట, జూన్ 30 ప్రభాతవా ర్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి దేవస్థానంలో ప్రసాద విక్రయ విభాగంలో సరుకులు చింతపండు దొంగతనం విషయంలో ఆలయ ఈవో కమిషనర్ ఎస్. వెంకటరావు కొరడా జులిపించారు. ఆరుగురుపై వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నలుగురును సస్పెండ్ చేస్తూ మరో ఇద్దరికి ఛార్జి మెమోలు అందజేసినట్లు చెప్పారు. దేవస్థాన ప్రసాద విక్రయాల విభాగంలో ఔట్సోర్సింగ్ సిబ్బంది ప్రసాదముల తయారీ సరుకులను చింతపండు దొంగతనం చేసిన విషయంలో ఉన్నత స్థాయి కమిటీ సమర్పించిన నివేదికను ఈవో పరిశీలించిన తర్వాత ప్రసాద విక్రయశాల విభాగంలో తప్పిదాలు జరిగినట్లు చెప్పారు.



విక్రయశాల విభాగంలో సరుకులను రోజువారీగా స్టాక్ రిజిస్టర్ ప్రకారం పరిశీలించక విధుల పట్ల నిరక్ష ్య వైఖరి కనపరిచిన స్టోర్ గుమస్తా పి. నవీన్ ప్రసాదంలో తయారీ సరుకుల హెచ్చుతగ్గుల విషయంలను పై అధికారులకు తెలియపరచకుండా ఔట్సోర్సింగ్ సిబ్బంది దొంగతనం చేసేందుకు అవకాశం కల్పించి విధుల పట్ల నిరక్ష ్యం వహించిన సహాయ పాచకులు టి.వాసు, ఎస్బి. సంతోష్, ఎస్. కృష్ణమాచార్యుల ను సంజాయిషీలు కోరుతూ విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ప్రసాదంలో తయారు స్టాకును రిజిస్టర్లను ఎప్పటికప్పుడు పరిశీలించక విధుల పట్ల నిరక్ష ్య వైఖరి ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల అజమాయిషీ లోపించి క్రింది స్థాయి సిబ్బంది అవకతవకలకు పాల్పడుటకు పరోక్షంగా అవకాశం కల్పించినందుకు సంబంధిత పర్యవేక్షకులు ఏ. సత్యనారాయణ శర్మ, వి. వెంకటేశంలపై అభియోగములు మోపుచు చార్జిమెమోల ద్వారా సంజాయిషీ కోరుతున్నట్లు చెప్పారు.

# అమ్మ భరోసా కిట్టుల పంపిణీ

*ఆలేరు జూన్ 30 ప్రభాతవార్త*

ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన జమీందారీ సురేఖకు అమ్మ భరోసా కిట్టును జిల్లా కలెక్టర్ హనుమంతరావు అందజేశారు. కొలనుపాక గ్రామంలో గల గర్భిణీ స్త్రీ అయిన సురేఖతో కలెక్టర్ ఆప్యాయంగా మాట్లాడి, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సమయానికి భోజనం చేస్తున్నావా మందులు వేసుకుంటున్నావా అంటూ అడిగి తెలుసుకున్నారు.గర్భధారణ సమయంలో ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని సమయానికి ఆహారం తీసుకుంటే పుట్టబోయే శిశు ఆరోగ్యంగా జన్మిస్తారని అన్నారు. వారి కుటుంబ పరిస్థితుల్ని



అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలో మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా ఉండాలని సూచించారు. భవాని కుటుంబానికి అవసరమైన పోషకాహారాన్ని అందించేందుకు న్యూట్రిషన్ కిట్టును వారికి అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేసుకోవడం పూర్తిస్థాయిలో ఆరోగ్యకరమని పైసా ఖర్చు లేకుండా ప్రసవించవచ్చని వివరించారు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సమయంలో తల్లి బిడ్డకు అవసరమైన మందులు టీకాలు ఉచితంగా అందజేయబడతాయని అన్నారు. ఇంకా కాన్పు తర్వాత 102 వాహన సేవ ద్వారా తల్లిని బిడ్డతో కలిపి ఇంటి వద్దకు దింపే సదుపాయం కూడా ఉందని వివరించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ భార్గవి, హెచ్ ఈ ఓ యాకన్నా, హెచ్ ఎస్ కృష్ణ రెడ్డి, కే సురేష్, ఏ ఎన్ ఎం సునీత, ఆశా వర్కర్ లలిత, రాధిక, నిల వేణి, కవిత, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంచ మంజుల ఉద్యోగ విరమణ

*యాదగిరిగుట్ట, జూన్ 30 ప్రభాతవార్త*

రాజపేట బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా చక్కటి విధులు నిర్వహించిన వంచ మంజుల ఉద్యోగ విరమణ కార్యక్రమం సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సాబేర అధ్యక్షత వహించగా ఎంఈఓ శరత్ యామిని కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు మాట్లాడుతూ



వృత్తికి న్యాయం చేస్తూ ఉపాధ్యాయ లోకానికి మరింత గుర్తింపు తెచ్చిన వంచ మంజుల సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ పి ఆర్ టి యు మాజీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మంగా భాస్కర్, మాధవి లత, నారాయణ, నిర్మల, మాజీ ఎంఈఓ జయ మోనాచార్యులు, రాజపేట మాజీ ఎంఈఓ బల్ల దామోదర్, బూర్గ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్న పలువురు మెమొంటోలు పూలమాలలు పుష్పగుచ్ఛంతో సత్కరించారు. మొదటగా శ్రీ సరస్వతి మాతా చిత్రపటానికి, పూలమాలలు వేస్తారు.

## ఎన్ఎటిఎల్ పవర్ ప్లాంట్ లో పడి యువకుడు మృతి

*మఠంపల్లి జూన్ 30 ప్రభాతవార్త.*



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలోని వేములూరు ప్రాజెక్టుపై ఎన్ఎటిఎల్ పవర్ ప్లాంట్ ను నిర్మించారు. దీనిని గత కొంతకాలంగా ఎలాంటి సేఫ్టీ లేకుండా దూర ప్రాంతపు వారిని తీసుకొచ్చి పని చేపిచ్చే క్రమంలో సుమారు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో కొత్తగా ఉద్యోగంలోకి వచ్చిన షేక్ ఉస్మాన్ వయసు 30 సంవత్సరాలు టర్బైన్లకు నీటిని వదిలే గేట్లను లేపాలని ప్లాంటుకు సంబంధించిన వారు చెప్పగా ఎలాంటి సేఫ్టీ లేకుండా నీటిలోకి దిగి కనిపించకుండా పోయాడు. గమనించిన ప్లాంట్ వారు సమాచారాన్ని పోలీసు వారికి మరియు అంబులెన్స్ వారికి అందించారు. సంఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసు వారు మృతదేహాన్ని గేట్లో ఇరకపోయి ఉండడంతో మృతదేహాన్ని బయటకు తీసేందుకు మఠంపల్లి ఎస్సై బాబు ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు మృతునికి భార్య ఎనిమిది సంవత్సరాల కూతురు 10 సంవత్సరాలకు కుమారుడు ఉన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండే నాయకుడు నిజాముద్దీన్

*హుజూర్నగర్ రూరల్ జూన్ 30 ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండే నాయకుడు నిజాముద్దీన్ అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మండలం లోని లింగగిరి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్ ఆకస్మికంగా మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఆయన పార్థివ దేహం పై సిపిఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ అందరికీ సుపరిచితమైన నాయకుడు నిజాముద్దీన్. అని , ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి కృషి చేసే గొప్ప నాయకుడు అన్నారు. లింగగిరి గ్రామాన్ని అభివృద్ధి లో ముందుంచారన్నారు. సిపిఐ పార్టీ తరఫున నిజాముద్దీన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమాల యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, యల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, దొంతగాని సత్యనారాయణ, సోమగాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఆసరా పింఛన్లు మంజూరు చేయాలి

*చండూరు,30జూన్,ప్రభాతవార్త:*



మూడు సంవత్సరాలుగా ఆసరా పింఛన్లు మంజూరుకు నోచుకోవడంలేదని, కేవలం వృద్ధాప్య పింఛన్ తీసుకుంటూ, మరణించినవారి భార్యలకు మాత్రమే ప్రభుత్వం నూతన పింఛన్ మంజూరు చేస్తుందని, మిగతావారిని పక్కన పెడుతోందని సమాచారహక్కు చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది 30సంవత్సరాలలోపు వితంతులైన మహిళలు పింఛన్ మంజూరుకోసం ఎదురు చూస్తున్నారని, పెండింగ్‌లో పెట్టకుండా ప్రభుత్వం అర్హులైన పేదలకు ఆసరా పింఛన్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే సహకారంతో వీధిదీపాల ఏర్పాటు



*చండూరు రూరల్,30జూన్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఇడికుడ గ్రామంలో వీధిదీపాలులేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆ గ్రామానికి 28ఎల్‌ఈడి లైట్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు మహ్మద్ ఘని, కడారి లక్ష్మయ్య, పంతంగి యాదగిరి, నాంపల్లి పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజసింగ్ రాజీనామా బిజెపికి తీరని లోటు

*కొండమల్లేపల్లి,30జూన్,ప్రభాతవార్త:*

భారతీయ జనతాపార్టీకి రాజసింగ్ రాజీనామా చేయడం పార్టీకి తీరని లోటని, వారిని పార్టీనుండి వెళ్లేలా చేయడంవల్ల పార్టీ మనుగడ చాలా కష్టం అని కొండమల్లేపల్లి మాజీ ఎంపిటిసి చెనగోని శివగౌడ్ అన్నారు. రాజసింగ్ రాజీనామా చేయడం గోశామహల్ నియోజకవర్గాన్ని ఊహించడం కష్టమని అన్నారు. డబ్బు మదంతో పార్టీలో పెత్తనం చేసేవారి సంఖ్య ఎక్కువ అవుతుందని, పార్టీలో ఉన్న కొందరు ఆధిపత్యంకోసం తమకు అనుమాయులుగా ఉన్నవారికి మాత్రమే పదవులు కట్టబెట్టి పార్టీ నాశనాన్ని కోరుకుంటున్నారని, ఇలాంటివారివల్ల తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావడం కలగానే మిగులుతుందని, పార్టీ పెద్దలు గమనించాలన్నారు. నమ్మకంతో పని చేస్తున్న కార్యకర్తలు, రాష్ట్ర, గల్లి నాయకులవల్ల పార్టీని వీడిపోకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని, పక్క పార్టీలకు అమ్ముడుపోయే నాయకులను నమ్ముకుంటే పార్టీ పరిస్థితి అధోగతి అవుతుందని అన్నారు.

## వీధిలైట్లు మంజూరు పట్ల హర్షం

*చండూరు రూరల్,30జూన్,ప్రభాతవార్త:*

మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో 28 వీధిలైట్లు మంజూరుకాగా, సోమవారం చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్, పార్టీ నాయకులు కాసాల పాండురంగారెడ్డి, భూతరాజు యాదయ్య, తీగల చంద్రశేఖర్, వందనపు నరేందర్, తీగల కృష్ణయ్య, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. వీధిలైట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



# త్వరలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్ల పంపిణీ చేస్తాం

: ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, జూన్ 30, ప్రభాతవార్త అర్హులైన** పేదల అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎంఎల్ఏ వేముల వీరేశం అన్నారు. సోమవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అసంపూర్తిగా వదిలేసిన 240 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులను ఎంపిక చేసి మంజూరు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి లబ్ధిదారులను ఎంపిక చేసి, ప్యాచ్ వర్క్ కింద ఏ ఇంటికి ఎంత ఖర్చు వస్తుందో ఆ యజమానికి నగదు అందజేస్తామని తెలిపారు. అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు మౌలిక సదుపాయాలు, సబ్ రోడ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఇవే కాకుండా అర్హులైన వారికి సొంత స్థలం ఉన్న వారికి ఇంద్ర మహిళను ప్రత్యేకంగా మంజూరు చేస్తామని తెలిపారు. పట్టణంలోని ప్రతి పేదకు విడతల వారిగా ఇండ్లను అందిస్తామని, ఎవరు అధైర్య పడరాదని అన్నారు. రెవిన్యూ అధికారులు, ప్రత్యేక అధికారి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, మున్సిపల్ మాజీ



చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, జి లక్ష్మీనరసింహ, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడలు చిన్న మల్లయ్య యాదవ్, వనమా వెంకటేశ్వర్లు, మారగోని ఆంజనేయులు గౌడ్, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, కుక్కల మోహన్ తదితరులు ఉన్నారు.




## ఓల్టేజ్ కరెంటు సమస్యను పరిష్కరించిన మున్సిపల్ చైర్ .పర్సన్ .రజిత. శ్రీనివాస్ గౌడ్

నకిరేకల్ ప్రభాతవార్త జూన్ 30

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వ వార్డు నందు ముత్యాలమ్మ గుడి దగ్గర గల ఇళ్ల లో కరెంట్ లో వోల్టేజ్ ఉండడం వల్ల విద్యుత్ ఉపకరణాలు పనిచేయుట లేదు, కావున ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ నకిరేకల్ విద్యుత్ శాఖ ఏఈ కి తెలిజేయగా రానున్న బోనాల పండుగ దృష్టిలో



ఉంచుకుని వారు ఈరోజు తాటికల్ రోడ్డు వెంబడి ఉన్న ట్రాన్స్ఫార్మర్ నుండి ముత్యాలమ్మ గుడి వరకు లైన్ పొడిగించి పాత ట్రాన్స్ఫార్మర్ నుండి వేరుచేసి యధావిధిగా కరెంట్ సప్లై చేయడం జరుగుతుంది. దీని వలన ఈ ప్రాంతంలో కొంత లో వోల్టేజ్ సమస్య తగ్గుతుందని. ఏ.ఈ. చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్ కి తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎలక్ట్రిసిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యా ఉన్నతికి సామాజిక మాధ్యమాలు తోడ్పడాలి"

డా.బెల్లి యాదయ్య



**నకిరేకల్ .ప్రభాత వార్త .జూన్ 30** ప్రపంచ సామాజిక వాద్యమ దినోత్సవం సందర్భంగా సోమవారం రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ఐక్యూ ఏసి విభాగం ఏర్పాటు చేసిన గోష్టికి అధ్యక్ష వహించి న. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బెల్లి యాదయ్యాక్టర్. బెల్లి. యాదయ్య మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలకు అత్యంత ప్రజాదరకొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాన స్రవంతి ప్రసారమాధ్యమాల వలెనే కచ్చితత్వం ప్రమాణాత్మక విషయాలనే సామాజిక మాధ్యమాలు ప్రజలకు చేరవేయాలని,వినోదం నిడివి తగ్గించి విద్యకూ విజ్ఞానానికి మరింత ప్రచారం కల్పించాలని అన్నారు.. సాంకేతిక విప్లవం వ్యాప్తితో అందుబాటులోకి వచ్చిన ప్రసార వ్యవస్థల్లో సామాజిక మాధ్యమాలు శరవేగంగా జనంలోకి వెళ్తున్నాయని, రేడియో, టీవీలు,ప్రధాన పత్రికల్లో చోటుదొరకని అనేక విషయాలను సామాజిక మాధ్యమాలు తమ యవనికల ద్వారా చేరవేస్తున్నాయని, పిల్లల నుండి పెద్దల వరకు యూట్యూబ్,ట్విట్టర్, ఫేస్ బుక్,ఇన్ స్టాగ్రాం తదితర సామాజిక మాధ్యమ వేదికలు సామాచారవ్యాప్తికి వినోద రంగ వ్యాప్తికి చేస్తున్న కృషి ప్రశంసనీయమని, రాజకీయాలు వాణిజ్యం కళలు సాంస్కృతిక విషయాల్లో సామాజిక మాధ్యమాల పాత్రను గమనిస్తూ వినియోగ దారులుగా విద్యార్థులు యువత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యక్రమానికి ఐక్యూఏసి కోఆర్డినేటర్ శ్రీనివాసాచారిఅనుసంధాన కర్తగా వ్యవహరించగావైస్ ప్రిన్సిపాల్ నాగు సీనియర్ అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, హరిత, మధుసూదన్ రెడ్డి, శంకర్, నర్సింహాచారి,ఉపేందర్, శివశంకర్,శ్రీను,కార్యాలయ సిబ్బంది వెంకన్న సయ్యద్ ,సుదర్శన్, కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. ప్రపంచ సామాజిక మాధ్యమ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన వకృత్వ పోటీల్లో గెలుపొందిన పవిత్ర,శివ,భాగ్యలక్ష్మి,గణేశ్ లకు ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య నగదు పారితోషికం బహుమతులను ప్రదానం చేశారు

## కెటిఆర్ జెపిజి ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

**కట్టంగూర్, జూన్ 30, ప్రభాతవార్త,** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల



సంఖ్యను పెంచేందుకు పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సమిష్టి కృషితో పని చేయాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్నగర్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇటీవల రూ.6.56 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే వేముల వీరేశం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు ప్రభుత్వం అందజేస్తున్న విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, రెడ్డిపల్లి సాగర్, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్ రావు, ఎంఈఓ అంబటి అంజయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుప్పపల్లి గంగాధర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు నాయిని ఇందిరాదేవి, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఐతగోని ఝాన్సీ, నాయకులు ఐతగోని నర్సింహ్మ, మిట్టపల్లి శివశంకర్, మ్రిరాజు, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ మేడి శంకర్, యువజన కాంగ్రెస్ నాయకులు మేడి విజయ్ కుమార్, మేడి నాగరాజు, మైనం అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే చేసి అర్హులైన ప్రజలకు పట్టాలను పంపిణీ చేయాలని సిపిఎం వినతి

చిట్యాల, జూన్ 30, ప్రభాతవార్త

మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో పేదల ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమికి సర్వే చేసి, హద్దులు నిర్ణయించి పట్టాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. చిట్యాల మండల రెవెన్యూ తహశీల్దార్ కృష్ణా నాయక్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. చిన్న కాపర్తి గ్రామంలో పదిహేను ఎకరాల పైగా భూమిని ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసి ఏండ్లు గడుస్తున్నా పట్టాలు పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న భూమిని ఇతరులు కబ్జాలకు గురి చేస్తున్నారని, వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమికి సర్వేయర్



ద్వారా సర్వే చేసి హద్దులు నిర్ణయించి, పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, మామిళ్ళ చిన్న వెంకటయ్య, గుర్జ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశానికి తిరిగి వచ్చిన రేగట్టెకు ఘన స్వాగతం పలికిన నాయకులు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 30** ఇటీవలి లండన్ పర్యటనను విజయవంతంగా ముగింపుకుని సోమవారం స్వదేశానికి తిరిగి వచ్చిన నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రేగట్టె మల్లికార్జున్ రెడ్డికి శంషాబాద్ జాతీయ విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం లభించింది.ఆయన రాకతో పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ పునర్వ్యవస్థీకరణ దిశగా కీలక పాత్ర పోషిస్తున్న మల్లికార్జున్ రెడ్డి నేతృత్వం పార్టీకి బలాన్ని ఇస్తోందని నాయకులు అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన అనుభవం, ముందుచూపు పార్టీకి మేలు చేస్తుందని వారు పేర్కొన్నారు.విమానాశ్రయం వద్ద మల్లికార్జున్ రెడ్డిని పలువురు పార్టీ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకుని శాలువాలు, జెండాలతో శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు.



## చిన్నకాపర్తి పాల సంఘం నూతన డైరెక్టర్ల ఎన్నిక

చిట్యాల రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో ఖాళీ అయిన రెండు డైరెక్టర్ స్థానాలకు సోమవారం ఎన్నికలు



జరిగాయి. ఈ ఎన్నికల్లో ఆయా స్థానాలకు డైరెక్టర్లుగా గుండెబోయిన చంద్రయ్య, దాసరి లింగయ్య లు ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లను ఆపార్టీ నాయకులు, సంఘం సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల కేంద్రం చైర్మన్ దాసరి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల సుందర్ యాదవ్, మెట్టు వెంకటేశం యాదవ్, వలిగొండ సోమయ్య, మెట్టు నరసింహ, వలిగొండ సత్యనారాయణ, గంధం రాజ్ కుమార్, మిద్దె ఎల్లమ్మ, రుద్రారపు శంకరయ్య, ఆవుల పెద్దులు, ఈరమళ్ళ లచ్చయ్య, బొమ్మగోని సత్తయ్య, పాలిమేర లింగయ్య, ఆడెపు యాదయ్య, పాలిమేర పరమేష్, మెట్టు రమేష్, బూడిద ముత్తయ్య, ముక్కాముల యాదయ్య, శేఖర్, అన్నెపు కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడు పాల సంఘం అధ్యక్షుడిగా మారగోని యాదయ్య

**చిట్యాల రూరల్, జూన్ 30, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడిగా మారగోని యాదయ్యను సోమవారం జరిగిన సమావేశంలో డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# వరి కి ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంట ఆయిల్ ఫామ్ ను సాగు చేయాలి

రైతులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు

**నల్గొండ రూరల్ జూన్ 30, ప్రభాతవార్త:** అధిక దిగుబడి, ఆదాయాన్నిచ్చే సులభతరమైన, వాణిజ్య పంట ఆయిల్ పామ్ ను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దండేపల్లి గ్రామానికి చెందిన రైతు సంకినపల్లి వెంకటరెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో 12.5 ఎకరాల విస్తీర్ణంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టగా, జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మొదటి మొక్కను నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆయిల్ పామ్ మొక్కను ఒకసారి నాటితే 4 వ సంవత్సరం నుండి నిర్విరామంగా 30 సంవత్సరాల వరకు సరాసరిన ఎకరానికి 10 నుండి 12 టన్నుల దిగుబడిని తీసుకోవచ్చని, అంతేకాక ఎకరానికి లక్ష ఇరవై వేల నుండి లక్ష యాభై వేల వరకు నికర ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. అలాగే ఆయిల్ పామ్ పంటకు జంతువుల నుండి దొంగల నుండి ఎటువంటి బెడద ఉండదని, ఆయిల్ పామ్ వేసిన రైతు ప్రతి నెల ఆదాయాన్ని తీసుకొనే సౌకర్యం ఉంటుందని చెప్పారు. ఇతర పంటలలో ప్రకృతి వైపరీత్యాలు, చీడ పీడలు ఎక్కువ అని, అదే ఆయిల్ ఫామ్ లో చీడ, పీడల గొడవ ఉండదని, ఈ మొక్కలు ప్రకృతి వైపరీత్యాలను సైతం తట్టుకొని నిలబడగలుగుతాయని అన్నారు. ప్రభుత్వం నుండి ఆయిల్ ఫామ్ పంట సాగుకు 100 !! రాయితీతో మొక్కలు సరఫరా చేయడమే కాకుండా, మొక్కకు నీరు అందించే డ్రిప్ పరికరాలను రాయితీపై ఇవ్వడం



జరుగుతుందని వెల్లడించారు. అంతేకాక మొదటి నాలుగు సంవత్సరాలకు మొక్కల యాజమాన్యానికి ఎకరానికి 4200 రూపాయల చొప్పున ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి మరియు నీటి వనరులు ఉన్న ప్రతి రైతు సాంప్రదాయ వ్యవసాయ పంటల నుండి ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటల వైపు రావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి పిన్నపురెడ్డి అనంత రెడ్డి , పతంజలి ఫుడ్స్ జిల్లా జనరల్ మేనేజర్ యాదగిరి , ఉద్యాన అధికారులు, శ్వేత, రిషిత, నసీమా మరియు ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు ప్రసాద్, మనోహర్, భారత్, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు మరియు గ్రామ రైతు లు పాల్గొన్నారు

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు

బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి

.. అడిషనల్ ఎస్పి జి. రమేష్

**నల్లగొండ ప్రభాతవార్త జూన్ 30 :** నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి




చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, అదేవిధంగా జులైలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అడిషనల్ ఎస్పీ జి. రమేష్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచనలతో ఏర్పాటు చేసిన ఆపరేషన్ ముస్కాన్ 11 సమావేశ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా మూడు సబ్ డివిజన్ పరిధిలో మూడు టీమ్ లుగా ఏర్పాటు చేసి ఈ యొక్క ఆపరేషన్ నిర్వహించడం జరుగు తుందన్నారు. 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన, వదిలి వేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపనిలలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాల కార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందన్నారు. ఎవరైనా బాలల స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించినా, వెట్టి చాకిరీ చేయించినా అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పరిశ్రమలు, ఇటుక తయారీ, హోటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరికి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవని హెచ్చరించారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరికి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలి అని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కృష్ణయ్య, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కృష్ణవేణి, ఏ.హెచ్.టి.యు ఎస్ఐ రంగా రెడ్డి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో ముందుండాలి

రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి

**నల్లగొండ, ప్రభాత వార్త, జూన్ 30 :** ప్రభుత్వ విద్యా రంగం పటిష్ట పరచడంలో టీయస్ యుటిఎఫ్ సంఘ సభ్యులు ముందు ఉండాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.రాజశేఖర్ రెడ్డి సూచించారు. సోమవారం టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఆ సంఘ అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి అధ్యక్షతన సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీఎస్ యుటిఎఫ్ సంఘ ఉపాధ్యాయులు పనిచేసే ఆయా ప్రాంతాలలో పరిస్థితులకు అనుగుణంగా పాఠశాలలో స్టడీ అవర్ నిర్వహణకు అదనపు సమయం కేటాయించాలని కోరారు. ఈ విద్య సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు సకాలంలో అందించి నందుకు, ఈసారి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూడా నోటు పుస్తకాలు అందించినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. మారుమూల ప్రాంతాల్లో విద్యార్థుల అవసరం మేరకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని అలా కాకుండా జిల్లా కేంద్రానికి, హైవే లకు దగ్గర్లో గల ప్రాంతాలకు ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాల కోసం డిప్యుటేషన్లు చేయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తీరు మారకపోతే ప్రత్యక్ష చర్యలకు దిగుతామని హెచ్చరించారు. పిఆర్సి గడువు తీరినందున పిఆర్సి రిపోర్టు వెంటనే తెప్పించుకొని అమలు పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరో రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి మాట్లాడుతూ జూలై చివరి నాటికి సంఘ సభ్యత్వం పూర్తి చేయాలని జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, బి. అరుణ, కోశాధికారి వడిత్య రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, గేర నరసింహ, యాట మధుసూదన్ రెడ్డి, రమాదేవి, నలపరాజు వెంకన్న, చిన వెంకన్న, పగిళ్ల సైదులు, కొమ్మరాజు సైదులు, ఆడిట్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, నర్సింహ్మ మూర్తి, భాను ప్రకాష్, గిరి యాదగిరి, యరనాగుల సైదులు, శ్రీలత, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.







# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలి

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**నల్లగొండ ప్రభాతవార్త జూన్ 30 :** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం మొత్తం 122 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 67, రెవెన్యూ శాఖకు 55 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఎప్పటిలాగే ఎక్కువ ఫిర్యాదులు వ్యక్తిగత విషయాలకు సంబంధించి, భూములకు సంబంధించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించి ఉన్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని, ప్రజావాణి ఫిర్యాదుల తో పాటు, ముఖ్యమంత్రి ఫిర్యాదులు, తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతా రామారావు, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ఏడాది కాలంలో వ్యాపారంలో డిసిసిబి బ్యాంకు అగ్రస్థానం

రూ.598.16 కోట్లకు పెంపు ..

బ్యాంకు మొత్తం వ్యాపారం రూ.2940.29 కోట్లు చేరువ ..

డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ ప్రభాత వార్త, జూన్ 30 :** వ్యాపారంలో డిసిసిబి బ్యాంకు ఏడాదికాలంలో అగ్రస్థానంలో నిలిచినట్లు డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పాలక వర్గాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. చైర్మన్ గా ఏడాదికాలం పూర్తయిన సందర్భంగా బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన వార్షికోత్సవం జరుపుకొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో బ్యాంక్ వ్యాపారము గతంలో ఎన్నడు లేని విధంగా ఒక సంవత్సరంలో రూ.598. 16 కోట్లకు పెంచుకోవడంతో పాటు బ్యాంకు మొత్తం వ్యాపారం రూ.2940.29 కోట్లు చేరుకుందన్నారు. పాలకవర్గం ఏర్పాటు జరిగిన వెంటనే క్రాప్ లోన్ గరిష్ట పరిమితి రూ. 1లక్ష నుండి రూ.1 లక్ష యాభై వేలు పెంచుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా లోన్ల విషయంలో పాత పుస్తకాలు అవసరం లేకుండా నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఈ పాలకవర్గం క్రాప్ లోన్ బడ్జెట్ రూ. 100 కోట్లకు పైగా తీసుకొచ్చామన్నారు. అదేవిధంగా నూతన పథకాలు ఎన్.ఎల్.ఎం, గ్రామీణ ప్రాంతాలలో గృహ రుణాలు, సొసైటీలకు గోడౌన్ నిర్మాణాల కోసం వరల్డ్ లార్జ్ గ్రైన్ స్టోరేజ్ ప్రాజెక్టు, ఇతర పథకాలను తీసుకురావడంతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఈ పాలకవర్గం నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని వివరించారు. ఈ అభివృద్ధికి సహకరించిన పాలకవర్గాన్ని, బ్యాంకు సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పాశం సంపత్ రెడ్డి, కొండా సైదయ్య, విరిగినేని అంజయ్య, గుడిపాటి సైదయ్య, శ్రీ ధనావత్ జయరాం, బంటు శ్రీనివాస్, కోడి సుష్మ, కొమ్ము కరుణ, కె. వీరస్వామి, బ్యాంకు సీఈఓ శంకర్ రావు, బ్యాంకు జీఎం నర్మద, బ్యాంకు డీజీఎంలు, ఏజీఎంలు, బ్యాంకు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కూడళ్లకు ప్రత్యేక విశిష్టత ఉండే విధంగా నామకరణం, విగ్రహాల ఏర్పాటు...

## .. సోషల్ మీడియాలో అందరినీ ఆకర్షిస్తున్న ఉప ప్రధానార్చకులు మాధవాచార్యుల ఊహ చిత్రాలు....

*యాదగిరిగుట్ట, జూలై 1 ప్రభాతవా ర్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి క్షేత్రంలో కమిషనర్ ఆలయ ఈవో వెంకట్రావు ఆలోచనలు, తీసుకుంటున్న సలహాలు వేగంగా అమలులోకి వస్తున్నాయి.



"శ్రీ గరుడ సర్కిల్"

దీంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయి. ఆలయ భద్రత, పవిత్రతకు భంగం వాటిల్లకుండా, మరింత గౌరవాన్ని పెంపొందించేలా, దేవస్థానం ఆదాయం పెరిగేలా నిర్ణయాలు ఉండడం విశేషం. అందులో భాగంగానే ఈవో తీసుకున్న కొండ కింద ప్రధాన కూడళ్లకు విశేష నామకరణం విగ్రహాల ఏర్పాటు నిర్ణయం భక్తజనులందరికీ సంతోషాన్ని ఇచ్చింది. గత మూడు సంవత్సరాల కాలంగా ఉప ప్రధానార్చకులు కొడకండ్ల మాధవాచార్యులు కన్న కలలు నిజం కానున్నాయి. దీంతో సదరు ఉప ప్రధానార్చకులు కొడకండ్ల మాధవాచార్యులు గ్రాఫిక్స్ రూపకల్పనలో ఐదు ప్రధాన కూడళ్లలో విగ్రహాల ఏర్పాటు నామకరణం విశిష్టతను తెలుపుతూ సోషల్ మీడియాలో చేసిన పోస్టు ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకుంటున్నాయి. దీంతో అట్టి గ్రాఫిక్స్ చిత్రాలను ప్రతి ఒక్కరూ తమ ఫోన్లలోని పలు గ్రూపులలో షేర్ చేస్తూ సంతోషాన్ని పొందుతున్నారు. ప్రత్యేకత సంతరించుకున్న నామకరణ ఏర్పాటుతో యాదగిరిగుట్ట మరింత విశేషంగా రాణించనంది. పాదాల వద్ద శ్రీ హనుమాన్ సర్కిల్, పాత గుట్ట కూడలి వద్ద శ్రీ రామానుజ సర్కిల్, కొండపైకి వెళ్లే మార్గం కూడలికి శ్రీ ప్రహ్లాద సర్కిల్, రెసిడెన్షియల్ షూట్ వద్ద సర్కిల్ శ్రీ యద ఋషి సర్కిల్, విష్ణు పుష్కరిణి కొండపైకి వెళ్లే మార్గం ప్రెసిడెన్షియల్ సూట్, పాదాల వద్దకు వెళ్లే సర్కిల్ శ్రీ గరుడ సర్కిల్ గా నామకరణం చేసి దేవతామూర్తులను ఏర్పాటు చేయనున్నారు. కాగా 5 కూడళ్ళ



"శ్రీ హనుమాన్ సర్కిల్"

దేవతామూర్తుల పేర్లు విగ్రహాల ఏర్పాటుతో యాదగిరిగుట్ట కింద కూడా మరింత ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుంది. వైకుంఠ ద్వారము, పాత గుట్ట కూడలి, మల్లాపురం వెళ్లే దారిలో సర్కిల్, ప్రేసిడెన్షియల్ షూట్ సర్కిల్, మూడవ ఘాట్ రోడ్డు చౌరస్తా లలో దేవత మూర్తుల విగ్రహాల ఏర్పాటు, ప్రత్యేక పేర్లు అమల లోకి రానున్నాయి.. కృష్ణ శిలతో ఆలయాన్ని నిర్మించిన సమయంలోనే ఈ కూడళ్ళు ఏర్పాటు చేయగా భక్తులు ఎక్కడ ఉన్నారో, ఏ కూడళ్లలో ఉన్నారో తెలియని అయోమయ స్థితిలో అప్పటినుండి కొనసాగుతున్నారు. తప్పిపోయిన



"శ్రీరామానుజ సర్కిల్"



"శ్రీ యాదఋషి సర్కిల్"

వారి సమాచారం కూడా సులువుగా తెలుసుకునేందుకు సర్కిల్ నామకరణంతో సమస్య పరిష్కారం కానుంది. విజయవాడలోని బెంజ్ సర్కిల్ నామకరణతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నట్లు గానే విశిష్ట ప్రాధాన్యతను సంతరించుకోనుంది. కొండకింద సువిశాల ప్రాంతంలోని ఉన్న 5 ప్రధాన కూడళ్లకు నామకరణం తోపాటు విగ్రహాల ఏర్పాటు విషయంలో ఈవో వెంకట్రావు ప్రధాన అర్చకులు, ఇతర అర్చక బృందం, అధికారులతో ప్రత్యేకంగా చర్చలు జరిపి విశిష్టతను తెలుపుతూ నిర్ణయించారు. త్వరలో ఏర్పాటు కానున్న దేవత విగ్రహాల కూడళ్ళ నమూనా ముందుగానే ఆలయ ఉప ప్రధాన అర్చకులు కొడకండ్ల మాధవాచార్యులు ఎంతో శ్రమించి గ్రాఫిక్స్ ద్వారా చూపించడం పట్ల భక్తజనులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు... ప్రత్యేక సర్కిల్ ఏర్పాటు చేయాలి : పాతగట్టకు వెళ్లే శ్రీరామానుజ స్వామి విగ్రహం ఏర్పాటు చోట ప్రత్యేక సర్కిల్ ఆర్ అండ్ బి అధికారులు వెంటనే ఏర్పాటు చేయాలి. దర్శనానికి, ఇతర ప్రాంతాలకు వెళుతున్న భక్తులు, ప్రజలకు యాదగిరిగుట్ట క్షేత్రం వైష్ణవ క్షేత్రమా శైవ క్షేత్రమా గుర్తుపట్టేందుకు మొదట్లో ఉన్న శ్రీ రామానుజ సర్కిల్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది. అతి ముఖ్యమైన మొదట్లో ఉన్న ఈ ప్రాంతాన్ని వెంటనే ప్రత్యేక కూడలిగా నిర్మాణం చేపట్టాలి.

## నిత్య అన్న ప్రసాద వితరణకు రూ.25,000, 00 విరాళం



*యాదగిరిగుట్ట, జూన్ 30 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి క్షేత్రంలో నిత్యం కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణకు హైదరాబాద్ కొండాపూర్ కు చెందిన భూపతి రాజు సూర్యనారాయణ రాజులు సోమవారం 25 లక్షల రూపాయల విలువైన చెక్కును ఈవో కమిషనర్ వెంకట్రావుకు అందజేశారు. వారి మనవడు అనంత ఇషాన్ పేరున నిత్య అన్నప్రసాద వితరణ చేపట్టాలని వారు కోరారు. ఈ సందర్భంగా దాతలను ఏవో ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు చెప్పారు.

## వాసాలమర్రి పాల సంఘం చైర్మన్ గా పలుగుల భూపాల్



తుర్కపల్లి : మండలం వాసాలమర్రి గ్రామ పాల సంఘం చైర్మన్ గా పలుగుల భూపాల్ ఎన్నికైనారు. నూతన డైరెక్టర్లుగా వెంకటేశం, రాజు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ సన్మానించారు . ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పలుగుల రజిని కుమార్, పాల సంఘం మాజీ చైర్మన్ పలుగుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు గ్యార నరసింహులు, గోనె శ్రీనివాస్, పలుగుల బిక్షపతి, పలుగుల సత్యం, పలుగుల దేవేందర్, కొత్తతి కృష్ణ, రాజు, , శ్రీకాంత్, , ప్రతాప్, కొక్కొండ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఫెర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికతత చేసిన కలెక్టర్ : హనుమంతరావు,

*ఆలేరు జూన్ 30 ప్రభాతవార్త*



ఆలేరు పట్టణ కేంద్రం లో శ్రీ లక్ష్మీ నరసింహ ఫర్టిలైజర్ ఎరువుల మరియు విత్తనాల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు న్యాయమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాలను తప్పకుండా ఎమ్మార్పీ ధర మేరకు మాత్రమే అమ్మాలని అంతకు ఎక్కువగా అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్ పై వివరాలను సరిచూసుకోవాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేశాక బిల్లు రసీదు తప్పకుండా చూసుకోవాలన్నారు. బిల్లు రసీదులను పంట కాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. సూర్య సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు లేవని రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని ఎవరైనా కృత్తిమ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీలు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈఓ శివకుమార్, శ్రీరాములు సిద్ధార్థ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందినవారికి సన్మానం

*యాదగిరిగుట్ట, జూన్ 30 ప్రభాతవార్త*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో సోమవారం పదవీ విరమణ పొందిన పి. నర్సిరెడ్డి, సిహెచ్ వీరస్వామి, కే. లక్ష్మీ నారాయణ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వీపర్లుగా నియామకం అయి 34 సంవత్సరాలుగా సేవలందించిన వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరసింహమూర్తి, డిప్యూటీఈఓ దోర్భల భాస్కర శర్మ, ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీ నరసింహ చార్యులు, ఉప ప్రధానార్చకులు మాధవాచార్యులు, యూనియన్ అధ్యక్షులు గజ్వేల్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

## అనధికారిక ప్లాట్లను సందర్శించిన లోకాయుక్త బృందం.

*ఆలేరు జూన్ 30 ప్రభాతవార్త*



ఆలేరు మండలం శారజీపేట గ్రామ రెవెన్యూ పరిధిలో అనధికారిక రెవెన్యూ ప్లాట్ల ను సోమవారం లోకాయుక్త బృందం సందర్శించి పరిశీలించారు. సర్వే నెంబర్ 76 నెంబర్ రెండు ఎకరాల విస్తీర్ణంలో వజ్జే రజిని 2008 కొనుగోలు చేసి అనాదికారిక లే ఔట్ చేసి అమాయక ప్రజలను మోసం చేసి 270 ప్లాట ను అన్ని మోసం చేశారని, ఇటీవల ఆలేరు తహసీల్దార్ కార్యాలయం లో ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకపోవడంతో లోకయుక్తకు ఫిర్యాదు అయ్యామని తెలిపారు. సోమవారం లోకాయుక్త ప్రత్యేక బృందం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ పోలీస్ సిబ్బంది సహకారంతో ప్లాట్ల లబ్ధిదారులతో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో లోకయుక్త ఇన్వెస్టిగేషన్ అధికారి మత్తువ్ కుషి,వెంకట్ రావు, సుధాకర్, శ్రీనివాస్,తహసీల్దార్ వి. ఆంజనేయులు, సీ ఐ కొండల్ రావు, డి టీ ప్రదీప్, ఆర్ ఐ భద్రయ్య, పూర్ణ చందర్, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని మూస పద్ధతి విద్యా బోధన విధానాన్ని విడనాడి సాంకేతికత సహకారంతో కృత్యాధార బోధన సాగించి సత్ఫలితాలు సాధించాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. సోమవారం మండలంలోని పెద్ద దేవు లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు అత్తిలి వెంకటేశ్వర్లు సుమారు 50 వేల రూపాయల విలువ గల తమ సొంత నిధులతో విద్యార్థులకు డిజిటల్ తరగతుల ద్వారా బోధన అంది ం చాలనే సంకల్పంతో ఏర్పాటుచేసిన ప్రొజెక్టర్,డిజిటల్ స్క్రీన్ ను మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను పేద పిల్లలకు చేరువ చేసే దిశలో ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేస్తూ ఆయా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచడంతోపాటు వారికి నాణ్యమైన, మెరుగైన విద్యనందించాలనే ఉద్దేశంతో దాతల తమ సహకారం అందించడంతోపాటు స్వయంగా ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలో చదువుతున్న పిల్లల కొరకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభిన ందనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నరేందర్, తాజా మాజీ ఎంపీటీసీ అంబటి రాము, ఉపాధ్యాయులు కొండయ్య, లక్ష్మయ్య, మ ల్సూర్,సతీష్, పంచాయతీ కా ర్యదర్శి నిరంజన్ తదితరులున్నారు.



# ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం

మిర్యాలగూడ. జూన్ 30 ప్రభాతవార్త

ఆత్మరక్షణకు, ఆత్మవిశ్వాసం పెంపొందడానికి కరాటే ప్రతి ఒక్కరికి ఎంతగానో దోహదపడుతుందని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ కరాటే మాస్టర్ బంటు రామారావు వద్ద కరాటే లో శిక్షణ పొందుతూ బెల్టు గ్రేడింగ్ టెస్టులో అర్హత సాధించిన విద్యార్థులకు సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో డిఎస్పి రాజశేఖర్ రాజు తన చేతుల మీదుగా బెల్టులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలన్నారు. నేటి సమాజంలో ముఖ్యంగా విద్యార్థినిలు ఆత్మ రక్షణ కొరకు కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు చదువుతో పాటు కరాటే లోను శిక్షణ ఇప్పించాలన్నారు. సీనియర్ కరాటే మాస్టర్ బంటు రామారావు



30 సంవత్సరాలుగా పదివేల మందికి పైగా విద్యార్థులకు కరాటే లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో అర్హత సాధించిన విద్యార్థులు జాల సైదులు, రాకేష్ రెడ్డి లకు బ్లాక్ బెల్ట్, నాగార్జున, హేమంతులకు బ్రౌన్ బెల్ట్ లు, పి .అభిరామ్ కు గ్రీన్ బెల్టు, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు రామ నరసయ్య. మోతి రామ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పవర్‌ప్లాంట్‌లో మాకు ఉద్యోగాలు ఇవ్వండి

మిర్యాలగూడ, జూన్ 30 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్దనిర్మిస్తున్న యాదాద్రిపవర్ ప్లాంట్ ఏర్పాటులో తమ భూములు కోల్పోయిన తమకు ప్లాంట్‌నిర్మాణ సమయంలో ఇచ్చిన హామీ మేరకు వీర్లపాలెం గ్రామస్తులకు ప్లాంట్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సోమవారం గ్రామస్తులు సబ్ కలెక్టర్ కార్యాలయంలోవినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్లాంట్ నిర్మాణసమయంలో భూ సేకరణ జరిగినప్పుడు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలోగ్రామంలోని ప్రతి కుటుంబానికి ఉద్యోగం, ఉపాధి కల్పిస్తామని, అప్పటి ప్రభుత్వం,యాజమాన్యం హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు హామీని అమలు చేయకపోవడంతో గ్రామంలోనియువత నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించిగ్రామానికి చెందిన అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.



గ్రామానికిచెందిన నిరుద్యోగ యువత సబ్ కలెక్టర్ కార్యాలయానికి భారీగా తరలివస్తున్నారన్న సమాచారంమేరకు పోలీసులు విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేసి యువకులను కార్యాలయంలోకి రాకుండా అడ్డుకోవడంతో ధర్నా చేపట్టారు. అంతకు ముందు దామరచర్ల తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.నాగేందర్, శివానాయక్, రాధాకృష్ణ, హన్మంతు, బాలునాయక్‌తదితరులు పాల్గొన్నారు.

# మొద్దులు మోయడంతో మోడుబారిన విద్యార్థుల జీవితాలు

## ఇదీ అదర్శ పాఠశాల విద్యార్థుల దుస్థితి..క్లీన్ అండ్ గ్రీన్ పేరిట

మిర్యాలగూడ, జూన్ 30 ప్రభాతవార్త

నవ సమాజ నిర్మాణానికి బాటలు వేసేందుకు తరగతి గదుల్లోనే విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు వారితో బరువులు మోయిస్తున్నారు.బాల్యంలోనే బంగారు భవితకు బాటలు వేయాల్సిన ఉపాధ్యాయులు వారితో వెట్టిచాకిరీ చేయిస్తూబాల కార్మికులుగా చేస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. మిర్యాలగూడ మండలం తుంగపాడ్అదర్శ పాఠశాలలో 6,9,10వ తరగతి విద్యార్థులతో హరితహారంలో నాటిన చెట్లను అడ్డొస్తున్నాయనేనెపంతో ఏపుగా పెరిగి నీడనిస్తున్న పెద్ద చెట్లు కొమ్మలతో సహా విద్యార్థులతో నరికించి వాటిని వారితో బలవంతంగా మోపిస్తున్నట్లు సమాచారం. పాఠశాల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఇస్తున్న నిధులతోచేపట్టాల్సిన ఇలాంటి పనులను విద్యార్థులతో చేపించడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. తమపిల్లలు ప్రభుత్వం అందిస్తున్న వసతులను, సౌకర్యాలను వినియోగించుకొని విద్యావంతులవుతారనే లక్ష్యంతోఅదర్శ పాఠశాలకు పంపుతున్న తల్లిదండ్రులకు అశని పాతంలా తమ పిల్లలు ప్రమాదకరమైన ఈ పనులు చేయడంతమకు ఎంతో బాధ కలిగిస్తుందన్నారు. అంగ్ల మాద్యంలో తరగతి గదిలో విద్యార్థులు నేర్చుకోవాల్సినచిన్నారులు పాఠశాల ఏకరూప దుస్తుల్లో ఇలాంటి గొడ్డు చాకిరి చేయడం పట్ల పలు విమర్శలు వస్తున్నాయి.పాఠశాలలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో తరగతులకు



దుమ్మా కొట్టించి చెట్లను నరికించి మొద్దులు మోపించడం పట్ల పలు విద్యార్థులు సంఘాలు అందోళణ వ్యక్తం చేస్తున్నాయి. ప్రిన్సిపల్ వివరణ: క్లీన్ అండ్‌గ్రీన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఇతరులతో నరికించిన చెట్ల కొమ్మలనువిద్యార్థులు తీసివేశారన్నారు. పలు విద్యార్థి ప్రజా సంఘాల అందోళన: మిర్యాలగూడ మండలం తుంగపాడ్ అదర్శ పాఠశాలలో విద్యార్థులతో చెట్ల కొమ్మలు, మొద్దులను మోయిస్తూబాల కార్మికుల మాదిరిగా వారితో వెట్టి చాకిరి చేయిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్‌పై తగు చర్యలు తీసుకోవాలనిబిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, బిఆర్ఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎండిషోయబ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జగన్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. సంబంధిత విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఇలాంటి ఘటన జరుగుతున్నాయన్నారు.




# నేడు టూ టౌన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

మిర్యాలగూడ. జూన్ 30 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట పీడర్ పరిధిలో ట్రీ కటింగ్, ఏబీ స్విచ్, డిటిఆర్ మరమ్మత్తు పనుల్లో భాగంగా మంగళ వారం ఉదయం 8నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు టూ టౌన్ ఏ ఈ రవీందర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఫీడర్ పరిధిలో ఉన్న సీ ఎం ఆర్, లలిత జ్యువెలరీ, వర్షిత హాస్పిటల్ బజారు, జనతా బుక్ స్టాల్ వరకు విద్యుత్ సప్లై నిలిపివేయబడుతుందని వ్యాపారులు ప్రజలు సహకరించాల్సిందిగా ఏ ఈ కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

మిర్యాలగూడ. జూన్ 30 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం లోని తడకమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1992 93 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం పాఠశాల ప్రాంగణంలో జరిగింది. 32ఏండ్ల క్రితం తాము చదివిన పాఠశాల కి చేరిన పూర్వ విద్యార్థులంతా ఒకే వేదిక పైకి చేరి సందడి చేశారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని తమ బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. వేడుకల్లో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిక్షనరీలు బహుకరించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి సహాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి.జానకిరామయ్య. అజయ్.భాస్కర్ రెడ్డి సైదులు.రవి రామకృష్ణ వెంకన్న నాగరాజు. ఎలకాని రమణ. నాగయ్య కవిత.సుమలత. మంగమ్మ.హైమది తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



వేములపల్లి, జూన్ 30 ప్రభాతవార్త

ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రూరల్ ఏడిఇ రవీందర్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా రైతులకు, కాంట్రాక్టర్లకు, వినియోగదారులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ భూముల్లో, వ్యాపార సమ్ముదాయాల్లో విద్యుత్ లైన్లు ప్రమాద భరితంగా ఉన్నట్లయితే విద్యుత్ శాఖ వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులు , విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రీడింగ్ రూమ్ ప్రారంభం



*నేరేడుచర్ల జూన్ 30 ప్రభాతవార్త*

ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఠాగూర్ ఆడిటోరియం రీడింగ్ రూమ్ ను సోమవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఇన్ చార్జ్ ప్రిన్సిపల్ పి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అకాడమిక్ విద్యతోపాటు పోటీ పరీక్షలకు సంసిద్ధులయ్యేందుకు భవిష్యత్తులో పోటీని తట్టుకొని పోటీ పరీక్షల లో రాణించాలంటే తప్పనిసరిగా పత్రికలు, మ్యాగజైన్సు, జనరల్ నాలెడ్జ్ సంబంధించిన పుస్తకాల పఠణం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రైవేటు విద్యాలయంలలో మూస పద్ధతిలో కేవలంఅకాడమిక్ విద్య కాకుండా ప్రభుత్వ కళాశాలలో విద్యతో పాటు పోటీ పరీక్షల్లో కూడా రాణించేందుకు చేపట్టిన ఈ వినూత్న పద్ధతి విద్యార్థులకు ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు, విద్యార్థిని విద్యార్థులు ఈ రీడింగ్ రూమును సద్విని చేసుకొని ప్రతిరోజు తప్పనిసరిగా రీడింగ్ రూము తరగతులకు హాజరై ప్రతిరోజు న్యూస్ పేపర్లు మ్యాగజైన్లు జనరల్ నాలెడ్జి పుస్తకాలు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జానకిరామ్ రెడ్డి అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, ప్రణతి, నరసింహారావు ,శ్రీనివాసులు,వెన్నెల, నరేందర్, సునీత, వెంకన్న,అంజయ్య, నరసింహ చారి గణేషు, ప్రసాదు, వీరు నాయక్, అపర్ణ వీరేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు జూన్ 30 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం సందర్భంగా ఏకాదశ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చననలు, సహస్రనామ అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తన లు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభి రెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మక ర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

*మేళ్లచెరువు జూన్ 30 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం జరిగిన మండలస్థాయి అన్ని కార్మిక సంఘాల సమావేశంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూ జూలై 9వ తేది కార్మికుల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను, హ క్కులను హరిస్తుందని, లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. బిజెపి ప్ర భుత్వం కార్పోరేట్ కంపెనీలకు లబ్ధి చేకూర్చే విధంగా లేబర్ కోడ్‌లను తీసుకు రావడం మూలంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాల ను తుంగలో తొక్కి కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఎగుమతి, దిగుమతి చేసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు లేకపోవడంతో కార్మికులంతా మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించే సమ్మెలో అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులు, అసంఘటితరంగ కార్మికులు, ప్రభుత్వ సెక్టార్‌లో పనిచేసే ఉద్యోగకార్మికులు పాల్గొని కార్మికులకు న్యాయం జరిగే విధంగా కార్మిక హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వివిధ కార్మిక సంఘాల నాయకులు, సంఘాల సభ్యులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏరియా ఆస్పత్రిలో హార్ట్ డాక్టర్‌ను నియమించాలి



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 30 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో గుండె జబ్బులను చూసే కార్డియాలజిస్ట్ డాక్టర్‌ను వెంటనే నియమించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని అనుములగూడెం గ్రామ పార్టీ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలోని అనేక మంది ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడం జరిగిందని, 100 పడకల ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు లేక పేద, బడుగు, బలహీన వర్గాలు సరైన వైద్యానికి నోచుకోవడం లేదని అన్నారు. ఏరియా ఆస్పత్రిలో 52 మంది డాక్టర్లకు గాను 15 మంది డాక్టర్లు మాత్రమే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే డయాలసిస్ వ్యాధిగ్రస్థులకు పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందించాలని ఆస్పత్రిలో మరిన్ని బెడ్ సౌకర్యాలు రోగులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల మురళి,నాయకులు నకినబోయిన శంభయ్య,గోవిందు,వెంకన్న, కోటేశ్వరరావు,కోటయ్య,గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దాచారం ఎమ్ ఆర్ పి ఎస్ నూతన గ్రామ కమిటీ



*నేరేడుచర్ల జూన్ 30 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దాచారం గ్రామం ఎమ్ ఆర్ పి ఎస్ నూతన కమిటీని సోమవారం మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా నకిరేకంటి రామకృష్ణ అధికార ప్రతినిది పేర్ల గోవర్ధన్, ఉపాధ్యక్షుడు కోట లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పేర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు పేర్ల సతీష్, కార్యదర్శులు నాగేల్లి వెంకటేష్, నకిరేకంటి రాంబాబు, సంయుక్త కార్యదర్శి నకిరేకంటి రవి, ప్రచార కార్యదర్శులు పేర్ల సంపత్, అధిముల రాజు, కోట సుధాకర్, సన్నీ, హుస్సేన్, కిరణ్, సాయి, జస్వంత్, కార్తీక్ తదితరులను ఎన్నుకొని నియామక ప్రతం అందజేశారు. అనంతరం అరుణ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పార్టీ దిమ్మెలను నిర్మించాలని, పాత దిమ్మెలకు రంగులువేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ మండల కమిటీ నాయకులు పాల్వాయి ఉదయ్ కుమార్, మండల సంయుక్త కార్యదర్శి పల్లె సల్మాన్ రాజ్, మాదిగ మండల కార్యదర్శి ఆదిమల్ల బాబురావు, పల్లె సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ట్రేడ్ లైసెన్స్ ల పై అవగాహన

*నేరేడుచర్ల జూన్ 30 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటి పరిధిలో100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 29వ రోజు సోమవారం



దుకాణా దారులకు ట్రేడ్ లైసెన్స్ లపై అవగాహన కల్పించారు, పురపాలక సంఘం పరిధిలోని వివిధ వార్డుల యందు డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు, మురుగు కాల్వాలు పూడికలు తీసి, మురుగు కాల్వల వెంట పిచ్చి మొక్కలు పెరగకుండా గడ్డి మందు దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించారు. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావనసంఘాలు వీధి వ్యాపారుల సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు ,4వ వార్డులో నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించి. పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేశారు,ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# హుజూర్ నగర్ వార్త



## పౌరహక్కుల ప్రాధాన్యత తెలుసుకోవాలి



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 30 ప్రభాతవార్త*

రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా సమాజంలో పౌరులకు కల్పించిన హక్కుల ప్రాధాన్యతను తెలుసుకోవాలని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మెరిగ అశోక్,ఎస్సీ సంక్షేమ వసతిగృహం వార్డెన్ సరితలు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని 11వ వార్డులో పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి హక్కులతోపాటు బాధ్యతలు ఉంటాయని గుర్తుంచుకోవాలని సమాజంలో తోటి వ్యక్తుల తో కలిసి మెలిసి కొనసాగాలంటే మన హక్కులను పొందుతూ ఎదుటి వారి హక్కులను బాధ్యతగా గుర్తించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు,చింతిర్యాల నాగయ్య,మేళ్లచెరువు ముక్కంటి,ఇతర నాయకులు,స్థానిక మహిళలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## డంపు యార్డ్‌గా మారిన బైపాస్ రోడ్డు

### .. రోడ్ల వెంట చెత్తా చెదారం, కోళ్ల వ్యర్థాలు

### .. దుర్వాసన భరించలేకపోతున్న స్థానికులు





*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 30 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణం నుంచి మఠంపల్లి, లింగగిరి తదితర ప్రాంతాలకు వెళ్లే లింగగిరి బైపాస్ రోడ్డు ఇరుపక్కల చెత్తా చెదారంతో రహదారి మొత్తం డంప్ యార్డ్‌గా మారింది. ఇక్కడ రోడ్డు వెంట చెత్తతోపాటు కోళ్లు, చేపలు, ఇతర జంతువుల వ్యర్థాలు, కుళ్లిన కూరగాయలు వంటివి ఇష్టం వచ్చినట్లుగాపడేస్తున్నారు. మున్సిపాల్టీ చెత్తను డంప్‌యార్డ్‌కు తరలించకుండా కొంత మంది ఇక్కడ చెత్తను వేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా చికెన్, మటన్, ఫిష్ వ్యాపారులు కొంత మంది తమ షాపుల వ్యర్థాలను ఇక్కడ వేస్తున్నారని వారు వాపోతున్నారు. దీనివల్ల దుర్వాసనతోపాటు పందులు, కుక్క లు స్వైర విహారం చేస్తున్నాయని, కుక్కలు వచ్చీపోయే వారి మీద దాడి చేస్తున్నట్లు వారు పేర్కొంటున్నారు. గతంలో బైపాస్‌లో ఉన్న చెత్త చెదారం విషయంలో స్థానికులు నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో ఇక్కడ ఉన్న చెత్తను, వ్యర్థాలను మున్సిపాల్టీ అధికారులు తొలగించారు. కానీ తిరిగి మళ్లీ పరిస్థితి మొదటి వచ్చి రోడ్ల వెంట ఇష్టం వచ్చినట్లుగా చెత్తను, కుళ్లిపోయిన పదార్థాలను, వ్యర్థాలను వేస్తుండటం పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించకుంటే మున్సిపాల్టీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని వారు పేర్కొంటున్నారు.

## లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంతోష్ నాయక్

*తుర్కపల్లి, జూన్ 30 ప్రభాతవార్త*

సంగ్య తండా కు చెందిన భూక్య సంతోష్ నాయక్ ను లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు. గతంలో జిల్లా లంబడి హక్కుల పోరాట సమితి అధ్యక్షునిగా కొనసాగారు .తనపై నమ్మకంతో నియమించినందుకు రాష్ట్ర జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ అవకాశాన్ని ప్రజా శ్రేయస్సు కోసం, గిరిజనుల హక్కుల సాధనకై నిత్యం పాటుపడతానన్నారు.

## ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి ని 100 పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేయాలి



*ఆలేరు జూన్ 30 ప్రభాతవార్త*

ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి ని 100 పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చెయ్యాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు మండల సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సిపిఎం సీనియర్ నాయకులు సూదగాని సత్యరాజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నియోజక వర్గ కేంద్రంలో ఉన్న ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల ఆసుపత్రి గా ఉన్న ఆసుపత్రి ని 100 పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల ఆసుపత్రిని దాని స్థాయి తగ్గించి 15 పడకల ఆసుపత్రి కి తగ్గించారని,ఆలేరు 30 పడకల ఆసుపత్రి ని 100 పడకల ఆసుపత్రి గా మార్చి ఆలేరు ప్రాంత ప్రజలకు,గైనిక్ , హార్ట్ ,జనరల్ , కన్ను,పంటి అన్ని రకాల వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరోగ్య పరంగా ఏ చిన్న ఇబ్బంది తలెత్తిన హైదరాబాద్ కె పోవాల్సిన పరిస్థితి ఆలేరు ప్రజలకు ఏర్పడింది అని అన్నారు ఆలేరు ఆసుపత్రి స్థాయి నీ పెంచి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే ఆలేరు ప్రజల చిరకాల కోరిక ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు నల్ల మాస తులసయ్య, పిక్క గణేష్, అందే అంజయ్య, జాలపు లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కో ఆప్షన్ మెంబర్ గా టాస్కా సభ్యుడిని తీసుకోవాలి



*యాదగిరిగుట్ట, జూన్ 30: ప్రభాతవార్త*

వయోజనులకు అండగా టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) నిలబడుతుందని, న్యాయం జరిగే వరకు పోరాడుతుందని జిల్లా టాస్కా ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట్ల వెంకటేశం పునరుద్ఘాటించారు. సోమవారం కాచారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మండల టాస్కా అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల టాస్కా ప్రధాన కార్యదర్శి పులుగం చక్రపాణి గ్రామ వయోజనులకు స్వాగతం పలికారు. చట్టం ద్వారా వయోజనులకు చేకూరిన రక్షణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రయోజనాలు తదితర అనేక అంశాలపై ఎర్రగుంట్ల వెంకటేశం ప్రసంగించారు. వృద్ధాప్యం లో ఒంటరి తనానికి లోనుకావద్దని, గ్రామం లో వయోజనులు సంఘటి తంగా వుంటే సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయన్నారు. ఉన్న ఆస్తులు పిల్లల పేరు మీద రాసేసి తర్వాత ఇబ్బందులకు గురి కావద్దని, చరమాం కంలో వీలునామా రాసి జాగ్రత్తలు పడవచ్చునని సూచించారు. జిల్లాలో 425 కేసులలో వయోజనులకు టాస్కా అండగా నిలిచి ఎలా న్యాయం కోసం పోరాడిందో అనేక సంఘటనలను ఆయన వివరించారు. ప్రతి పంచాయతీ పాలక వర్గంలో కో ఆప్షన్ సభ్యుడుగా టాస్కా సభ్యుడిని తీసుకోవాలని,గ్రామ వయోజనులకు స్థానికంగా సంపూర్ణ న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. రాజకీయాలతో టాస్కా కు ఎలాంటి సంబంధం లేదని, ఇది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని స్పష్టం చేశారు.మండల టాస్కా అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య మాట్లాడుతూ రాష్ట్రంలో 70 లక్షలకు పైగా ఉన్న వయోజనుల కోసం ప్రత్యే క పథకాలు రూపొందించాలని కోరారు.వృద్ధులకు ప్రత్యేకంగా ఆశ్రమాలు, ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని, శ్రీ లక్షి ్మ నరసింహాస్వామి దేవాలయంలో ప్రతిరోజూ ఉదయం సాయంత్రం ఒకగంట చొప్పున వృద్ధులకు ఉచిత దర్శనం కల్పించాలని డిమాండ్ చేసారు. దాదాపు వందమందికి పైగా పాల్గొన్న వయోజనులు ఒకటిరెండు రోజుల్లో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకుంటామని ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా టాస్కా సంయుక్త కార్యదర్శి బండారు బిక్షపతి, భువనగిరి మండల అధ్యక్షుడు పి రోమన్ తోపాటు జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రాగి సహదేవ్, మండల కమిటీ నాయకులు నూకల సుధాకర్ రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్, గౌడ యాదగిరి తదితరులు

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు అందజేత




*రాజపేట, జూన్ 30 ప్రభాతవార్త*

రాజాపేట మండలం దూది వెంకటాపురం ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఊకంటి అరుణాబుచ్చిరెడ్డి విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేసి అభినందించారు. 2024!!25 ఎస్ఎస్సి బ్యాచ్ లో ప్రథమ,ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు ఎర్రోళ్ల హరిప్రియ కు రూ. 20,000, ఎర్రోళ్ల స్ఫూర్తి కి 10,000 రూ. లు. గంజి భానుతేజ కు 5000 రూపాయ ల నగదును అందజేసి అభినందించారు.మరొక దాత గుల్లెన ఐలయ్య పాఠశాల మౌలిక వసతుల కోసం రూ.10,000 ల విలువైన చెక్ ను అందజేశారు. బుచ్చిరెడ్డి, గుల్లెన ఐలయ్య లకి పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసి సన్మానించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు: సుంచు విజయలక్షి ్మ, టీచర్స్ వెంకటేశ్వర్లు, రవీందర్, శ్రీనివాస్, చారి, ఎలేందర్ రెడ్డి, కనకయ్య, మధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం ఛైర్మన్ గా శ్రీనివాస్ ఎన్నిక


*మోటకొండూర్ జూన్ 30 ప్రభాతవార్త*



మోటకొండూర్ మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం నూతన చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగపల్లి శ్రీనివాస్ ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన డైరెక్టర్లు బొట్ల పరశురాములు, కట్కూరి విజయ, బుగ్గ శ్రీకాంత్, ను ఎన్నుకున్నారు తన గెలుపుకు సహకరించిన రైతులకు,నాయ కులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తూ రైతులకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం పాడి రైతులు శ్రీనివాస్ కు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## యాదగిరిగుట్ట పైన శివాలయంలో ప్రత్యేక పూజలు.

*యాదగిరిగుట్ట, జూన్ 30 ప్రభాతవార్త*



యాదగిరిగుట్ట శ్రీ లక్షీ ్మనరసింహస్వామి వారి క్షేత్రం కొండపైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తజనులు అధిక సంఖ్యలో మొక్కు పూజలు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో అర్చక బృందం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వయంభు అయిన రామలింగేశ్వర స్వామి వారి దర్శనం వల్ల కలిగే ఫలితాలను ఆలయ అర్చకులు వివరించారు. దర్శనం చేసుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్షీ ్మనరసింహస్వామి వారిని భక్తుల అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసే మొక్కలు చెల్లించుకున్నారు. ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగు చర్యలు తీసుకున్నారు.

## బీసీ కాలనీ అభివృద్ధికి సహకరించాలి

*ఆలేరు జూన్ 30 ప్రభాతవార్త*

ఆలేరు మున్సిపల్ 8 వ వార్డు బి సీ కాలనీ అభివృద్ధి కి సహకరించాలని బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు ఎలుగాల హరికృష్ణ అన్నారు. సోమవారం ఆలేరు మున్సిపల్ మేనజర్ జగన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న సమయంలో 1 ఒక్క రూపాయలు కూడా వెచ్చించిన దాఖలు లేవని విమర్శించారు.వార్డు ఇక్కడ వేసిన పిచ్చి మొక్కలు చెత్త చెదారం ఉందని, వచ్చే వర్షాకాలంలో సిజనల్ వ్యాధులు గురి అయ్యే ప్రమాదం ఉందని వాపోయారు.మురికి కాలువ లో వెంటనే బ్లీచింగ్,పినయిలు చెల్లించి శుభ్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజి పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్,నవీన్ కుమార్, ప్రదీప్,సాయి కిరణ్,నరేష్, విశాల్,శ్రీను,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## పాముకుంటలో సివిల్ రైట్స్ డే

*రాజాపేట జూన్ 30 ప్రభాతవా ర్త*

రాజపేట మండలం పాముకుంట గ్రామంలో సోమవారం తహసిల్దార్ ఇంద్రకర్ అనిత సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. హరిజనవాడలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టగా అంటరానితనం రెండు గ్లాసుల పద్ధతి లాంటి సమస్యలు ఏమైనా ఉన్నావా అని ప్రజలతో మమేకమై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ లో చేరిన పాల సొసైటీ ఛైర్మన్



*రాజపేట, జూన్ 30 ప్రభాతవార్త*

రెండోసారి గెలిచిన బేగంపేట గ్రామ మిల్క్ సొసైటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన బొమ్మగాని రామస్వామి సోమవారం మాజీ డిసిసిబి చైర్మన్ గుంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. మండల టిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, రాజపేట పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి భోగ హరినాథ్, పాముకుంట గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు మొలుగు సోమలింగం, మాజీ సర్పంచ్ పంబ కరుణాకర్, నూతనంగా గెలిచిన మిల్క్ సొసైటీ చైర్మన్ నీలా బిక్షపతి, నీల రమేష్, కూతురు నరసింహులు, తోట మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రూ. 25 వేల మెటీరియల్ అందించిన హెచ్ఎం

*రాజాపేట, జూన్ 30 ప్రభాతవార్త*



ప్రధానోపాధ్యాయులలో ఆణిముత్యం, వృత్తికి పూర్తి న్యాయం చేస్తూ, ఉపాధ్యాయులతో కలివిడిగా ఉంటూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు వారిపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రుల లక్ష్యాలు నెరవేర్చేందుకు నిరంతరం శ్రమిస్తూ, తాను తీసుకున్న వేతనానికి పూర్తి న్యాయం చేస్తూ, అదనంగా ఉద్యోగం చేస్తున్న పాఠశాలలో సంవత్సర కాలంలోనే పిల్లల కోసం, పాఠశాల కోసం 1.5 లక్షల రూపాయలు సొంత డబ్బులు ఖర్చు చేయడం సింగారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డికి దక్కింది. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎల్. రవీందర్ రెడ్డి సొంత నిధులతో సుమారు 25 వేల రూపాయలు విలువ గల షూ (బూట్లు) ,టై, బెల్టులు మొత్తం 61 విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా మండల విద్యాశాఖ అధికారి చందా రమేష్ చేతుల మీదుగఅందించారు.

ఎంఈఓ చందా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే సౌకర్యాలతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర రెడ్డి ఇప్పటి వరకు పాఠశాల మౌలిక వసతులు, విద్యార్థులకు షూ, టై, బెల్టులకై సుమారుగా ఒక లక్షా యాభై వేలు స్వంత డబ్బును ఖర్చు చేయడం అభినందించాల్సి న విషయమని, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని గుణాత్మక విద్య ను పొందాలని ఆకాంక్షి ంచారు.

పాఠశాల లో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడానికి, నాణ్యమైన విద్యను అందించడానికి పాఠశాల కు తన సహాయ సహకారాలు ఎల్లపుడూ ఉంటాయని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సి హెచ్ సుప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కి విద్యార్థినీ, విద్యార్థులందరూ, పేరెంట్స్, జర్నలిస్టులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో రైతులు ఆర్థిక లాభాలు పొందవచ్చు

*తుంగతుర్తి . జూన్ 30. ప్రభాతవార్త*

ప్రజా ప్రభుత్వం రైతంగానికి సాగునీరు విద్యుత్ వనరులు అందించడంతో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పు సంభవించిందని సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. గగన్ డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గం కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో రైతులకు అగ్రి డ్రోన్ లపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో మరింత ఆర్థిక లాభాలను పొందుటకు డ్రోన్స్ ద్వారా చేసే పనులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పురుగు మందులను పిచికారీ చేయడానికి డ్రోన్ లను ఉపయోగించడం వల్ల రసాయనాలు పంటలపై ఏక రీతిగా ప్రయోగించ బడతాయన్నరు.ఇది ఉపయోగించి రసాయనాల మొత్తాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుందన్నారు.డ్రోన్



లు తక్కువ వ్యవధిలో పెద్ద ప్రాంతాన్ని కవర్ చేయగలవని, తద్వారా మాన్యువల్ స్ప్రేయింగ్‌కు అవసరమైన శ్రమ మరియు సమయాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, సొసైటీ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సేవలను పునరుద్ధరించాలి

*తుంగతుర్తి . జూన్ 30. ప్రభాతవార్త*

నియోజకవర్గకేంద్రం నుండి గతం లో నడిపిన ఆర్టీసీ సేవలు పునరుద్ధరించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. సోమవారం సూర్యాపేటలో బస్సు డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుండి ఉదయం ఐదు గంటలకు ఖమ్మం అన్నారం హైదరాబాదు ఐదున్నర గంటలకు ఎనిమిదిన్నర గంటలకు హనుమకొండ గతంలో నడిచినటువంటి బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని అన్నారు. నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ తుంగతుర్తి కి బస్సు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రజలు ఆసుపత్రులు అవసరం నిమిత్తం ఖమ్మం హనుమకొండకు నిత్యం ప్రయాణిస్తారని గతంలో నడిపిన సర్వీసులను



పునరుద్ధరించి నూతనంగా బస్సులు డిపోకు 79 వచ్చాయని అందులో కొన్నిటిని తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుండి నడపాలని డిపో మేనేజర్ ను ,సీఐ నీ కోరారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు దశాబ్దాలుగా ఒకే కార్యాలయంలో పనిచే సి అదే కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగి

*తుంగతుర్తి. జూన్ 30. ప్రభాతవార్త*

42 సంవత్సరాలుగా ఒకే కార్యాలయంలో ఉద్యోగం నిర్వహిస్తూ అదే కార్యాలయంలో రిటైర్మెంట్ పొందడం అరుదైన సంఘటనగా చెప్పవచ్చు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో 1984 సంవత్సరంలో క్లర్క్ గా ఉద్యోగాన్ని పొందిన వందనం వెంకటేశ్వర్లు అంచలంచెలుగా ప్రమోషన్లు పొందుతూ సోమవారం పదవీ విరమణ పొందారు .సుమారు నాలుగు దశాబ్దాలకు పైగా సహకార సంఘం రాజకీయంగా వివిధ పార్టీల చైర్మన్లు అయినప్పటికీ అందరి మన్ననలను పొందుతూ అనేక ప్రమోషన్లు పొందుతూ 2025 లో పదవీ విరమణ పొందే నాటికి సీఈఓ గా పనిచేసి పదవి విరమణ పొందారు. రైతులతో మమేకమై ఉన్నతాధికారులతో సత్సంబంధాలు కలిగి ఉండి ఏ చైర్మన్ వచ్చినా



ఆచైర్మన్కు తలలో నాలుక లాగా ఉండి కార్యాలయానికి చెడ్డ పేరు రాకుండా ఎలాంటి మచ్చ లేకుండా అవినీతికి తావు లేకుండా ఉద్యోగాన్ని నిర్వహిస్తూ పదవీ విరమణ పొందడం పట్ల తుంగతుర్తి మండలం లోని వివిధ గ్రామాల రైతాంగం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వందనము వెంకటేశ్వర్ల సేవలను యావత్ రైతాంగం కొనియాడుతుంది సన్మానించారు వందనం వెంకటేశ్వర్లు తన శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని పలువురు వక్తలు అన్నారు .ఈ కార్యక్రమంలో అనేకమంది రైతులు పాల్గొన్నారు.

## గత రెండు పర్యాయాలు రైతు భరోసా రాలేదు

*తుంగతుర్తి. జూన్ 30. ప్రభాతవార్త*

రైతు భరోసా సహాయం రైతులకు అందిందని అధికారులు చెబుతుండగా మరోపక్క తమకు రైతు భరోసా నిధులు రావడంలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన బయ్య వెంకన్న అనే రైతు తనకు గత రెండు పర్యాయాలుగా రైతు భరోసా రావడం లేదని అంటున్నారు తాము ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని వ్యవసాయ శాఖ అధికారుల వద్దకు వెళితే తమకేమీ తెలియదని అంటున్నారని వెంకన్న తెలిపారు తనకున్న రెండున్నర ఎకరాల భూమికి గతంలో రైతు భరోసా వచ్చిందని గత రెండు పర్యాయాలుగా మాత్రం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతు భరోసా రాకపోవడంపై తాము ఎవరికి చెప్పుకోవాలో తెలియక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని అయినా ఫలితం లేకుండా పోతుందని అన్నారు ఇకనైనా అధికారులు కడుపేద రైతులమైన తమ గోడు పట్టించుకుని తమకు రైతు భరోసా వచ్చేలా చూడాలని కోరుతున్నారు ఇలాగే తుంగతుర్తి మండలంలో మరికొంతమంది కూడా రైతు భరోసా రాక ఇబ్బందులు పడుతున్న తీరుపై అధికారులకు



దరఖాస్తులు చేసుకున్న విషయం తెలిసిందే అయినా అధికారులు రైతులకు రావలసిన రైతు భరోసా విషయంలో సరియైన చర్యలు తీసుకోవడం లేదనే మాట వినవస్తుంది ఇకనైనా అధికారులు పట్టించుకుని రైతు భరోసా రాని రైతులకు న్యాయం చేయాలని రైతాంగం కోరుతుంది

## సూర్యాపేట వైద్య రంగంలో అభివృద్ధి చెందింది

*సూర్యాపేట టౌన్, జూన్ 30, ప్రభాతవార్త:*

దేశంలో వైద్యుల కృషి ఫలితంగానే స్మాల్ ఫాక్స్ పోలియో డయేరియా వంటి వ్యాధులు నిర్మూల చేయడం జరిగిందని, కరోనా సమయంలో దాదాపుగా 1500 మంది వైద్యులు దేశంలో మృత్యువాత పడినారని, యాభై లక్షల మంది ప్రజలు మరణించారని సూర్యాపేట ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. జూలై 1వ తేదిన డాక్టర్ బిసి రాయ్ జన్మదినం సందర్భంగా జరుపుకునే జాతీయ డాక్టర్స్ డే సంధర్భంగా సోమవారం సాయంత్రం ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ డాక్టర్ డే సందర్భంగా వైద్యులకు నర్సింగ్ సిబ్బందికి మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట నేడు వైద్యరంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని అన్నారు. ఒకప్పుడు ఎక్స్ రె మాత్రమే ఉన్న సూర్యాపేట ఈరోజు ఎంఆర్ఐ పరీక్షలు కూడా చేసే స్థాయికి ఎదిగిందని తెలిపారు. వైద్య రంగంలో ఘనసీయమైన అభివృద్ధితో నేడు హైదరాబాదులో బైపాస్ సర్జరీ చేసే స్థాయికి వచ్చామని, రేపు సూర్యాపేటలో కూడా వైద్యులు బైపాస్ సర్జరి చేయగల స్థాయికి చేరుకుంటామని అన్నారు. ఏ డాక్టర్ కూడ ప్రజల ప్రాణాలు తీయాలని అనుకోరని, కానీ కొన్ని అనుకోని పరిస్థితులలో పేషెంట్లు మృతి చెందడం జరుగుతుందని కాబట్టి పేషెంట్ల బంధువులు వైద్యులతో సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్డియాలజీ ఆర్థోపెడిక్, ఎండోస్కోపి మరియు ఇతర సేవలు సూర్యాపేటలో అందుబాటులోకి వచ్చాయని ఆయన అన్నారు. ప్రజలకు మరింత సేవలు అందించడానికి ఐఎంఏ నిరంతరం పనిచేస్తుందని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఆనంద్ దాంగ్డె ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ మరియు సంజీవ్ కుమార్ డాక్టర్లు పాల్గొన్నారు. సూర్యాపేట ఐఎంఏ ట్రస్ట్ అధ్యక్షులుగా డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఎన్నికైన సందర్భంగా పలువురు డాక్టర్లు అభినందనలు తెలిపారు.




## మద్యం సేవించి వాహనాలు నడప రాదు

*నూతనకల్.. జూన్ 30 ప్రభాతవార్త.*



మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీలు నిర్వహించి మాట్లాడుతూ వాహనదారులు సీట్ బెల్ట్ తో పాటు బైకు పైన వెళ్లేవారు తప్పకుండా హెల్మెట్లను ధరించాలని వకోరారు ఈ కార్యక్రమంలో పి ఎస్ ఐ గోపాల్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జూలై 14న తిరుమలగిరి కి సీఎం రాక

*తిరుమలగిరి జూన్ 30 ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 14న తిరుమలగిరి మండలానికి రానున్నారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల తెలిపారు సోమవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని మాలిపురం గ్రామ శివారులో సీఎం సభాస్థలిని పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు రాష్ట్రవ్యాప్తంగా నిరుపేద ప్రజలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జులై 14న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో సీఎం చేతుల మీదుగాపంపిణీ చేయనున్నామని ఆయన చెప్పారు రాష్ట్రంలో సుమారు మూడు నుండి నాలుగు లక్షల వరకు నూతన రేషన్ కార్డులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయడానికి రంగం సిద్ధం చేశారని అని చెప్పారు రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి రానున్నారని ఆయన చెప్పారు ఈ బహిరంగ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా 50 వేల మంది రైతులు ప్రజలను సమీకరించనున్నామని ఆయన చెప్పారు ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రివర్గం అందరూ పాల్గొననున్నారు అని చెప్పారు ఈ విలేకరుల సమావేశంలో సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవరావు డిఎస్పి ప్రసన్నకుమార్ తహసిల్దార్ హరి ప్రసాద్ రావు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకర జనార్ధన్ పేరాల వీరేష్ ధరావత్ రామోజీ, మాజీ ఎంపిటిసి దుప్పెల్లి అబ్బాస్, పొంగాల దాన సంతు సేవాలాల్ కమిటీ అధ్యక్షులు రాములు నాయక్ ప్రేమ్ కుమార్ సుధాకర్ రామోజీ తదితరులు పాల్గొన్నారు

## వర్షాలు పడాలని శివాలయంలో మామిడి తోరణాలతో అలంకరణ.

*ప్రభాతవార్త. తిరుమలగిరి*

మున్సిపాలిటీ లోని పాత గ్రామంలో శివాలయంలో తిరుమలగిరి గ్రామ పెద్దలు వర్షాలు కురవాలని శివాలయంలో శివునికి జలాభిషేకం నిర్వహించారు అనంతరం శివాలయంలోని చుట్టూ మామిడి తోరణాలతో అలంకరించారు మృగశిర దాటిపోయిన నేటికీ వర్షాలు రాకపోవడంతో రైతులు ఆందోళనలతో ఇబ్బందులకు గురవుతున్నారని వనర దేవుడు కనికరించి వర్షాలు కురవాలని సోమవారం రోజు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో ఎల్సోజు నరేష్ దుంపల కృష్ణారెడ్డి సంకేపల్లి రఘునందన్ రెడ్డి గుండా ఈశ్వరయ్య సామ ఆంజనేయులు రాపాక సోమేశ్ నరుత్తమ రెడ్డి భాస్కరాచారి నాని శ్రీనివాస్ పనికిరా యాదగిరి గజ్జల శేఖర్ వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలి

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 30 ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం సంస్థాన్‌నారాయణపురం మండలంలోని కోతులాపురం గ్రామంలో నిర్మిణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమానాలను పాటించాలని, ఇంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక నాణ్యత కలిగిన ఇసుకను చేరవేయాలన్నారు. మునుగోడు సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడ లభించే నాణ్యత గల ఇసుక లబ్దిదారులకు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఆర్డిఓ, తహాశీల్దార్లకు సూచించారు.



లబ్దిదారులకు మైక్రో ఫైనాన్స్ నుంచి డబ్బు చెత్తుకోకుండా మహిళా సంఘాల ద్వారా డబ్బులు తెచ్చుకుని ఇంటి నిర్మాణం పనులను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వి.శేఖర్‌రెడ్డి, తహాశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.




## ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలి

### :కాంగ్రెస్ నేత ఐలయ్య యాదవ్



సంస్థాన్‌నారాయణపురం, జూన్ 30 ప్రభాతవార్త

మండంలోని లచ్చమ్మగూడెంలో ఉన్న ప్రభుత్వ ఇండ్ల స్థలాలను గ్రామంలోని ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలకు పంపిణీ చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఆ గ్రామ మాజీ సర్పంచు జక్కలి అయిలయ్య యాదవ్ తహాశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యరమకంలో నాయకులు నోముల మాధవరెడ్డి, జక్కలి విక్రమ్, పగిళ్ల శేఖర్, వరికుప్పల ఇద్దయ్య తదితరులున్నారు.

## అంకిత భావంతో విధులు నిర్వహించాలి

చౌటుప్పల్, జూన్ 30 ప్రభాతవార్త



విధి నిర్వాహణలో ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతారావు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తూ సోమవారం ఉద్యోగ విమరణ పొందిన కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగ విరమణ పొందిన నర్సింహారెడ్డి ఉద్యోగం చేసిన ప్రాంతాల్లో చేసిన సేవలను ఈ సందర్బంగా గుర్తు చేస్తూ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి ఘనంగా సత్కరించారు. నర్సింహారెడ్డి విడిఓగా విధుల్లోకి వచ్చిన తర్వాత 37 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో అంచెలంచెలుగా పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలో వివిధ హోదాల్లో పనిచేస్తూ నేడు కమీషనర్‌గా ఉద్యోగ విరమణ చేయడం ఆయన అంకిత భావానికి నిదర్శమన్నారు. గత వేసవిలో చౌటుప్పల్ మున్సిపాలిటీలో తాను మున్సిపాలిటీలో పర్యటించిన సమయంలో తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొందని, తమ సూచనలను తప్పకుండా పాటించడంతో పాటు వారం రోజుల్లో ప్రజల నుంచి ఎలాంటి సమస్య రాకుండా ట్యాంకర్లను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు నిధుల కొరత లేదని, పట్టణానికి 300 ఇండ్లు మంజూరు అయ్యాయన్నారు. నాన్యతా ప్రమాణాలను పాటిస్తూ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నూతన కమిషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి అద్యక్షతన జరిగిన సభలో విశ్రాంత అదనపు కలెక్టర్ మహేందర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్లు రాందుర్గారెడ్డి, సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్ నాయక్, ఎంపిసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కాంశెట్టి శైలజ భాస్కర్, ఎండి.బాబా షరీఫ్, బండమీది మల్లేశం, బొడిగె బాలక్రిష్ణగౌడ్, విజయలక్ష్మీ, రామాలయం అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, మాజీ మార్కెట్ చైర్మన్లు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బడుగు మాణిక్యం, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన మద్యం పట్టివేత

చౌటుప్పల్, జూన్ 30 ప్రభాతవార్త



చౌటుప్పల్ ండలంలో న ోమవారం సాయంత్రం ప్రత్యేక తనిఖీ లు చేపట్టారు. కిరాణా షాపుల నిర్వా హణ పేరిట మద్యం విక్రయి స్తున్న షాపులపై సిఐ మన్మ దకు మార్ ఆద్వర్యంలో పోలీసులు ప్రత్యే క సో దాలను నిర్వహించారు. ఈ సంద ర్బంగా ఎస్.లింగోటం గ్రామం లోని తూర్పునూరి సువర్ణ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 41 క్వార్టర్ బాటిల్స్, వల్లందాసు యాదమ్మ ఇంట్లో 36 క్వార్టర్ బాటిల్స్, ఓసి 180 ఎంఎల్ బాటిల్స్ 1, 90 ఎంఎల్ బాటిల్స్1 మొత్తం 14.130 లీటర్ల మద్యంను సీజ్ చేసిన్లు తెలిపారు.

## చెరువుగట్టులో గిరి ప్రదర్శనకు ప్రణాళిక

### పాత మాస్టర్ ప్లాన్ రద్దుకు ఆదేశం

### గట్టుపై నూతన కోనేరు అభివృద్ధి

### దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 30



నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలంలో ఉన్న చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌళి శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ తెలిపారు.సోమవారం ఆమె చెరువుగట్టు లో ఉన్న శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రిన్సిపల్ సెక్రటరీకి ,స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యకార్యనిర్వహణ అధికారి ఛాంబర్‌లో దేవాలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఇతర సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ముందుగా రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఎస్.వెంకట్రావు దేవాలయానికి సంబంధించి 44 ఎకరాల స్థలం గుట్టపైన ఉండగా,కింద 90 ఎకరాల స్థలం ఉందని,ప్రస్తుతం దేవాలయ నిధులు 24 కోట్లు ఉన్నాయని, సంవత్సర ఆదాయం 14 నుండి 16 కోట్లు వస్తున్నదని,రెండు కిలోల 640 గ్రాముల బంగారు,241 కిలోల వెండి ఉన్నట్టు వివరించారు.దేవాలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను,ప్రస్తుతం ఉన్న అస్తవ్యస్త నిర్మాణాలు,భవిష్యత్తులో దేవాలయ,భక్తుల అవసరాలు తదితర వాటిపై వివరించారు.తర్వాత ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి మహత్యం,దర్శనానికి ఇతర జిల్లాల నుండి,ప్రత్యేకించి అమావాస్య రోజు లక్షల సంఖ్యలో వచ్చే ప్రజలు,ఆదాయం అన్ని తెలుసుకున్న తర్వాత రాబోయే 20,30 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందనే విషయంపై సమీక్షించారు.ఈ సందర్భంగా సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది.ముఖ్యంగా ప్రస్తుతం చేపట్టిన అన్ని రకాల అస్తవ్యస్త నిర్మాణాలన్నింటిని వెంటనే నిలిపివేయాలని,మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని,సాధ్యమైనంత త్వరగా కుంభాభిషేకం జరిపించాలని,ఇందుకు స్థపతితో పాటు,ఇంజనీరింగ్ అధికారులు దేవాలయ పరిసరాలన్నింటినీ పర్యటించి పనికొచ్చే నిర్మాణాలు కొనసాగించడం,పనికి రానివాటినన్నింటిని వెంటనే ఆపేయడం చేయాలన్నారు.భక్తుల వసతికి డార్మెటరీ నిర్మాణాన్ని చేపట్టాలని, గుట్టపైన ,కింద వాహనాలు ఆపేందుకు పార్కింగ్ ప్రదేశాన్ని అభివృద్ధి చేయాలని, ప్రణాళిక ప్రకారం స్థపతి సూచనలు,సలహాల మేరకు టాయిలెట్లు నిర్మించాలని,గిరిప్రదక్షిణకు ప్రణాళిక రూపొందించాలని,కళ్యాణ మండపం విస్తరించడానికి,అలాగే గుట్ట పైకి వెళ్ళడానికి, ముఖ్యంగా మూడు గుండ్ల వద్దకు వెళ్లేందుకు నడకదారి ప్రణాళిక రూపొందించాలని,శాస్త్రీయ పద్ధతిలో క్యూలైన్ల నిర్మాణం చేపట్టాలని, వాహన మండపం,గోశాల,ప్రస్తుతం ఉన్న నడకదారికి మరమ్మతు, సీసీ కెమెరాల నిఘా పెంచడం,దేవాలయ భూమికి సంబంధించి భూ సేకరణ పూర్తి చేయడం,చెరువు,కోనేరు అభివృద్ధికి అధ్యయనం చేసి ప్రణాళిక రూపొందించాలన్నారుధార్మిక పరిషత్ ప్రత్యేక సలహాదారు గోవింద హళ్లి మాట్లాడుతూ నల్గొండ వద్ద ఉన్న చెరువుగట్టు అతి పురాతమైన దేవాలయాలలో రెండవదని,ఒకటి చిత్తూరు జిల్లా గుడిమల్లలో ఉందని,ఈ క్షేత్రం 108 వ పరశురామ క్షేత్రంగా నిలుస్తున్నదని,చెరువుగట్టు దేవాలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాల్సి ఉందని ,యాదగిరిగుట్టలో నరసింహ స్వామి, చెరువుగట్టులో పరమేశ్వర స్వామి గుర్తుకొచ్చేలా అభివృద్ధి చేపట్టాలని, వచ్చే పరుశురామ జయంతి నాటికి దేవాలయంలో ఏదైనా విశేషమైన కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి, పునర్వైభవం తీసుకువచ్చేందుకు చేపట్టనున్న చర్యలపై వివరించారూర్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,మాజి ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి,నేతలు నేతగాని కృష్ణ,వడ్డె భూపాల్ రెడ్డి, గడుసు శశిధర్ రెడ్డి, వారాల రమేష్

## ఛాయా సోమేశ్వర ఆలయ ప్రాముఖ్యతను భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలి..

నల్లగొండ ప్రభాతవార్త జూన్ 30:

ఎంతో చరిత్ర కలిగిన పానగల్ ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రాముఖ్యతను భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌళి శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం ఆమె నల్గొండ సమీపంలోని పానగల్ లో ఉన్న శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఛాయా సోమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకం చేశారు. ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయ ప్రత్యేకత పై ఏమైనా సాహిత్యం ఉంటే ఇవ్వాలని ఆలయ నిర్వాహకులను అడిగారు. దేవాలయ చరిత్ర ను తెలుసుకున్న ఆమె దేవాలయ ప్రాముఖ్యతను, అదేవిధంగా శిల్ప విశిష్టత, చరిత్ర అన్నింటిని భద్రపరిచేలా చూడాలని ఆర్కిటెక్చర్ సూర్యనారాయణమూర్తి, అలాగే ధార్మిక పరిషత్ సలహాదారు గోవింద హళ్లితో అన్నారు. ఆలయ అర్చకులు ప్రిన్సిపల్ సెక్రటరీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికి విశేష పూజల అనంతరం వేద ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆమె దేవాలయంలో ఉన్న కొనేరును సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

*భువనగిరి ,జూన్ 30 ప్రభాతవార్త*

; ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 86 అర్జీలను,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లు కలసి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 54, జిల్లా పంచాయతీ శాఖ 8, జిల్లా వ్యవసాయ శాఖ 4, ఈ ఈ ఇరిగేషన్ 3, జిల్లా సంక్షేమ శాఖ 3, హౌసింగ్ 2, కోపరేటివ్ 2, విద్యాశాఖ 2, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 2, ఎస్సీ కార్పొరేషన్ 2, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్,



ఎస్సీ సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ శాఖ లకు ఒక్కొకటి చొప్పున అర్జీలను స్వీకరించారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యం

*భువనగిరి రూరల్ జూన్ 30 ప్రభాతవార్త:*



భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలోమండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగ పనిచేస్తున్న మాటూరి రాజు పదవి విరమణ మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ర్యాకల శ్రీనివాస్ హాజరై పాఠశాల చిన్నారులకు విద్యా సామాగ్రి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా రాజు తన బోధనను పాఠశాల విద్యార్థులకు అందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని వారి పదవీకాలంలో ఎంతో మంది విద్యార్థులను గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేష్ చిస్తి, మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు హౌసింగ్ పీడీ ఎంతగానో కృషి

*సూర్యాపేట జూన్ 30 ప్రభాతవార్త :*

జిల్లాలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు హౌసింగ్ పీడీ ధర్మారెడ్డి ఎంతగానో కృషి చేశారని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హౌసింగ్ పీడీ ధర్మారెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు అనుసరిస్తూ ప్రజల నుండి స్వీకరించిన ఇందిరమ్మ ఇండ్ల అర్జీలను హౌసింగ్ ఏఈల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఏఈలకు ముందుగా శిక్షణ ఇచ్చి తదుపరి క్షేత్రస్థాయి పరిశీలించేందుకు పిడి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదలుపెట్టినప్పటి నుండి ప్రతి రోజు నా మొదటి ఫోన్ కాల్ అలాగే చివరి ఫోన్ కాల్ హౌసింగ్ పీడీకే చేసి ప్రతిరోజు వివరాలు తెలుసుకునేదని తెలిపారు. 1983 నుండి 2025 వరకు 42 సంవత్సరాల పాటు హౌసింగ్ శాఖ లో వివిధ పనిచేస్తూ ఉన్నత స్థాయికి చేరుకున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు సంతృప్తిగా సేవ



చేసేందుకు కుటుంబ సభ్యుల సహకారం ఎంతగానో ఉంటుందని కొనియాడారు. పదవి విరమణ ప్రతి ప్రభుత్వ ఉద్యోగులకు సర్వసాధారణమని వచ్చే రోజుల్లో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో గడుపుతూ ఉన్న స్థాయికి చేరుకోవాలని ప్రజలకి ఏమైనా అవసరం ఉంటే సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.తదుపరి హౌజింగ్ పి డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ శంకర్ హౌసింగ్ డీఈ జబ్బార్ హౌసింగ్ ఏఈ లు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమిటీల పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

*భువనగిరి రూరల్ జూన్ 30 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్దిదారుల నుండి కమిటీల పేరుతో డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు కమిటీ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ ఉద్యోగులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని డబ్బులు అడిగితే ఇవ్వకూడదని, వెంటనే మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## సుదీర్ఘకాలం పోలీసు శాఖలో సేవలు అందించడం అభినందనీయం



*సూర్యాపేట జూన్ 30 ప్రభాతవార్త :*

జిల్లా పోలీసు స్పెషల్ బ్రాంచ్ నందు పని చేస్తున్న ఎస్ఐ ఖాజా మొయినుద్దీన్ , ఆర్ముడ్ రిజర్వ్ నందు పని చేస్తున్న ఎ ర్ యస్ ఐ వెంకటనారాయణ ఈరోజు ఉద్యోగవిరమణ పొందినారు. ఈ సందర్భంగా ఉద్యోగవిరణ పొందుతున్న ఇరువురి అధికారులను వారి కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి కె.నరసింహ ఐపిఎస్ గారు ఘనంగా సన్మానించారు, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయం అని వారి సేవలను ఎస్పి అభినందించారు, క్లిష్టమైన పోలీసు ఉద్యోగ విధుల నిర్వహణలో గృహిణిగా భర్తకు సహాయ సహకారాలు అందించడంలో భార్య సేవలు విలువైనవి అన్నారు. ఇంటిని, పిల్లలను ప్రయోజకులను చేయడంలో భార్య పాత్ర కీలమైనది అన్నారు. ఇరువురు కూడా కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరి యస్ ఐ స్థాయి పొందారు, జీవిత ప్రయాణంలో సంపూర్ణ సంతోషకరమైన ఉన్నత కుటుంబాన్ని ఏర్పాటు చేసుకున్నారు అని కొనియాడారు. పిల్లలు ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల కలను సాకారం చేయాలి, వారికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని తెలిపినారు. రిటైర్మెంట్ అనేది వయస్సు కే కానీ మనసుకు కాదు నచ్చిన పనిలో కృషి చేయాలని అన్నారు.అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు మాట్లాడుతూ విధులలో అంకితభావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కలవారని, అధికారులకు, క్రిందిస్థాయి సిబ్బందితో కలుపుకుని పోయేవారు అని తెలిపినారు.. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు మాట్లాడుతూ తోటి ఉద్యోగుల, ఉన్నతాధికారుల సహకారంతో, కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారంతో విలువైన పోలీస్ సేవలను అందించానని బావోద్వేగానికి గురైయ్యారు.ఈ కార్యక్రమంలో ఆర్ యస్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, నరసింహ చారి, మంజు భార్గవి, ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఇన్స్పెక్టర్ హరిబాబు, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, కుటుంబం సభ్యులు పాల్గొన్నారు.

## నాగారం సిఐగా నాగేశ్వరరావు

*నాగారం జూన్ 30 ప్రభాతవార్త*



నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా డి నాగేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో హైదరాబాద్ ఐజి కార్యాలయంలో పనిచేసే బదిలీపై నాగారం వచ్చారు. ఇక్కడ పనిచేసిన రఘువీర్ రెడ్డిని హైదరాబాద్ ఐజి కార్యాలయానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి కి బదిలీ సహజం. ఎమ్మార్వో

*నాగారం జూన్ 30 ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని ఎంఆర్ఓ హరి కిషోర్ శర్మ అన్నారు. తాహసిల్దార్ కార్యాలయం లో ఎం ఆర్ ఐ గా విధులు నిర్వహించిన మహ్మద్ అల్లాఉద్దీన్ పదవి విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 ఏళ్ల సర్వీసులో అనేకమందికి సేవలందించి మంచి పేరు సంపాదించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం తహసిల్దార్ జామీరోద్దీన్ డిప్యూటీ తాసిల్దార్ షాహిని బేగం సీనియర్ అసిస్టెంట్ షఫీ జూనియర్ అసిస్టెంట్లు మహేశ్వరి రేణుక ఆసిఫ్ సతీష్ భూభారతీ ఆపరేటర్ సంజీవరెడ్డి సిబ్బంది రామ నరసయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

*మద్దిరాల /జూన్ 30:ప్రభాత వార్త:*

రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఎస్ ఐ వీరన్న తెలిపారు సోమవారం నాడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం మండలంలోని రౌడీషీటర్ల కు కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో ఉంచుకొని శాంతి భద్రతలు కాపాడేందుకు రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు ఏవైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



## సిపిఓ కు ఘనంగా వీడ్కోలు

*భువనగిరి, జూన్ 30 ప్రభాతవార్త*

ఉత్తమ ఉద్యోగ అధికారిగా జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి జిల్లాలో సేవలు అందించారని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి సామ్యూల్ పదవి విరమణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చీఫ్ ప్లానింగ్ అధికారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నిరంతరం చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలు, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కలెక్టర్ ఫండ్ నుండి ఏ ఒక్క ఫైల్ పెండింగ్ లేకుండా వేగవంతంగా విధులు నిర్వహించావన్నారు. స్వాతంత్ర , గణతంత్ర దినోత్సవాల సందర్భంగా అన్ని శాఖల ప్రగతి నివేదికను తీసుకొని ముఖ్య అతిథి ప్రసంగించేందుకు రాత్రి ,పగలు ఎంతో కృషి చేశారన్నారు.ఇలా విధులలో ఆటకంకం లేకుండా చీఫ్ ప్లానింగ్ అధికారి సామ్యూల్ సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు.: కలెక్టర్ , ఇతర ప్రభుత్వ అధికారులు సిపిఓ ను ఘనంగా సన్మానించారు

# ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి కి కృషి చేస్తా

## అక్కన్న మాదన్న ఆలయాలు క్షేత్రస్థాయిలో పరిశీలన

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*బీబీనగర్, జూన్ 30 ప్రభాతవార్త:*





అక్కన్న, మాదన్నలు నిర్మించిన అతి పురాతన, చారిత్రాత్మకమైన ఆలయాలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో గల అక్కన్న మాదన్న లు నిర్మించిన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాల అభివృద్ధికి సోమవారం టూరిజం శాఖ జీఎం ఉపేందర్ రెడ్డి, ఆర్కిటిక్ కన్సల్టెన్సీ బండ శ్రీనివాసులు, ఆర్డీవో కృష్ణారెడ్డి తో కలిసి ఆలయాలను సందర్శించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాలను అనువణువును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యాటక రంగానికి ఊతం ఇవ్వడం కోసం కృషి చేస్తున్నదని, అందులో భాగంగానే నియోజకవర్గంలోని భువనగిరి ఖిల్లా అభివృద్ధికి ఇప్పటికే నిధులు మంజూరై పనులు ప్రారంభించినట్లు తెలిపారు. పోచంపల్లి తో పాటు బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో గల ఆలయాలను అభివృద్ధిపరిచేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాదు నగరానికి అతి చేరువులో గల భువనగిరి నియోజకవర్గంలో పలు ప్రాంతాలను టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 600 సంవత్సరాల క్రితం నిర్మించిన అతి పురాతన, ప్రాచీన నిర్మాణాలు నిర్మించబడి ఎంతో ప్రశస్తం కలిగి ఉన్న అక్కన్న మాదన్న ఆలయాలను, ప్రణాళిక బద్ధంగా, వాస్తుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని టూరిజం శాఖ అధికారులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఆలయానికి సంబంధించిన భూముల సర్వే తో పాటు, ఆలయాలకు సంబంధించిన మ్యాపులను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి, మాజీ చైర్మన్, ధర్మకర్త దండెం ప్రభాకర్, ఈవో రుద్ర వెంకటేషం, ధర్మకర్తలు రవీందర్, గాండ్ల నాగేష్, జస్వంత్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నరేందర్ రెడ్డి, సంధి గారి బసవయ్య, ఆగమయ్య గౌడ్, సుభాష్ రెడ్డి, పాండురంగంగా గౌడ్, కడెం రాజేష్ బాబు, దేవరకొండ వేణుగోపాల్, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్వహణ పరిస్థితులపై సమీక్ష

### జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు సమగ్ర ఆదేశాలు

*భువనగిరి, జూన్ 30 ప్రభాతవార్త*



;యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) , ప్రభుత్వ వైద్య కళాశాల నిర్వహణ, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాల సమీక్ష నిమిత్తం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆధ్వర్యంలో సోమవారం ఒక కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. నరేందర్, మహేశ్వరం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ నాగేంద్ర, భువనగిరి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, వైద్య శాఖ అధికారి చిన్నానాయక్, ఇతర మెడికల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆసుపత్రి ,మెడికల్ కళాశాల విభాగాలను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. వైద్య సేవల నాణ్యత, డాక్టర్లు మరియు నర్సింగ్ సిబ్బంది ఖాళీలు, శిక్షణా వసతులు, విద్యార్థుల హాస్టళ్లు, ల్యాబ్స్, బైమెడికల్ ఎక్విప్‌మెంట్ వంటి అంశాలపై పూర్తి స్థాయిలో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగాకలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, “జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన మానవ వనరులు, పరికరాలు, సేవలు అందుబాటులో ఉండేలా చూడాలి“ అని అధికారులకు స్పష్టంగా సూచించారు... ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు , బోధనేతర సిబ్బంది నియామకాలు మెడికల్ కౌన్సిల్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. ఏ విభాగంలోనైనా ఖాళీలు ఉంటే, వాటి వివరాలను తక్షణమే ప్రభుత్వానికి పంపించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధునాతన వైద్య సేవలను ప్రజలకు అందాల దుస్తు సాధించాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజలలో విశ్వాసం పెరిగేలా ప్రజాప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైద్య విద్య సంస్థల అధిపతులు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 30*

మాజీ ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదరణ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్.కె.సమ్మద్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యానాల రాంరెడ్డి, నేతగాని కృష్ణ, పుల్లెంల అచ్చాలు, జెరిపోతుల భరత్, ప్రజ్ఞపురం సత్యనారాయణ, చందు, రహీమ్ భాయ్, జిల్లా చిన్న, సూరబోయిన ప్రసాద్, మంద శ్రవణ్, ఎండీ సలీం, ఎండీ గౌస్, చాంద్ ఖురేషి, కల్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రామనర్సింహ రెడ్డికి మాజీ మంత్రి ఘన నివాళి

*చిట్యాల రూరల్, జూన్ 30, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన కర్నాటి రామనర్సింహ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సోమవారం రాత్రి ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి రామనర్సింహ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. రామనర్సింహ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్న రాజ్, చిట్యాల పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, నాయకులు మేడి ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# ప్రతి కార్యాలయం లో ఇంటర్నల్ కమిటీ ఏర్పాటు చేయాలి

### కోర్ట్ ఆదేశాలు తప్పనిసరిగా అమలు పర్చాలి.



*సూర్యాపేట జూన్ 30 ప్రభాతవార్త :*

పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణ కొరకు కార్యాలయాలలో ఇంటర్నల్ కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ పవార్ తసూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో జిల్లా , మండల స్థాయి కార్యాలయలాలో ఇంటర్నల్ కమిటీ ఏర్పాటు చేస్తూ వారం రోజుల్లో సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. కమిటీ ఏర్పాటు చేయకపోతే వారిపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణిలో పరిష్కరించిన ధరఖాస్తులు మరల జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార్లతో కలిసి ఏర్పాటైనా కమిటీ ప్రతి శాఖ కి సంబందించి పరిశీలించిన ప్రజా వాణి ధరఖాస్తులు యాదృచ్ఛికంగా కొన్ని ధరఖాస్తులు మరల పరిశీలించి దరఖాస్తులను పరిష్కరించటంలో నాణ్యత పాటిస్తున్నారా లేదా అని పరిశీలిసస్తామని అర్జీలు పరిష్కరించటంలో ఏమైనా తప్పులు దొర్లితే చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. జిల్లా అధికారులు తమ శాఖ పరిధిలో ఉన్న లోకా యుక్త, మానవ హక్కుల కమిషన్, ఎస్ సి, ఎస్ టి కమిషన్, స్థానిక కోర్ట్ కేసు లకి సంబందించి కౌంటర్ ఫైల్, కేసు క్లోజ్, కోర్ట్ ఆర్డర్ అమలు లాంటివి తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లా అధికారులు తమ పరిధిలోని సిబ్బంది కి పరిపాలన కి సంబంధించి పలు సూచనలు చేస్తూ పనులు త్వరగా అయ్యేలా చూడాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 62, ఎంపిడిఓ లకి 26, మున్సిపల్ కమిషనర్లకి 5, డి పి ఓ 4, డి ఐ ఓ 4 ఇతర శాఖలకు సంబందించినవి 22 మొత్తం 123 మొత్తం ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబందిత అధికారులకి పంపించటం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి పి ఓ యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస నాయక్, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభూసమేత తిరుమలనాథ స్వామి ఆలయం పరిశీలన

*చిట్యాల రూరల్, జూన్ 30, ప్రభాతవార్త*



:చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలో ఉన్న శ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి ఆలయాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, రాష్ట్ర ధార్మిక పరిషత్ ప్రత్యేక సలహాదారు గోవిందహరి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన ప్లానింగ్ అంశాలను సమీక్షి ంచి, త్వరితగతిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, జిల్లా నాయకులు చల్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు బీఅంతటి వెంకటేశం, మాజీ సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, నాయకులు తెల్సూరి సైదులు, అద్దెల లింగారెడ్డి, సత్తిరెడ్డి, ఆవుల సుందర్, ఏర్పుల నరసింహ, కురు యాదయ్య, సాగర్ల నాగరాజు, గోలి గణేష్, దేశబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.